తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి

మంగళవారం
24 నవంబర్ 2026

పేజీలు : 8

Follow :



వరి సాగు తగ్గించి తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలి

రైతులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచన

జిల్లావ్యాప్తంగా 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం ప్రారంభం

సూర్యాపేట(జనంసాక్షి):
ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో సాగునీటి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు.రానున్న యాసంగి సీజన్‌లో వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.నీటి లభ్యతను బట్టి పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన కల్పించేందుకు సూర్యాపేట జిల్లాలో చేపట్టిన 10 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పంటల వైవిధ్యీకరణకు సంబంధించిన అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో పది రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో సాగునీటి లభ్యత తగ్గే అవకాశాలను ముందుగానే గుర్తించి రైతులు పంటల ఎంపికలో మార్పులు చేసుకోవాలన్నారు.యాసంగిలో వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి పెసర, మినుము, శనగ, బొబ్బెర, జొన్న, మొక్కజొన్న, వేరుశెనగ, కూరగాయలు, పశుగ్రాస పంటలు సాగు చేయాలని సూచించారు. తక్కువ నీటి వినియోగంతో సాగు చేసే పంటలను ఎంచుకోవడం **వార్తా లోపలి పేజీలో**

జనంసాక్షి కథనానికి స్పందన..

కదిలిన యంత్రాంగం!

- మంగళవారం లోపు అంగన్వాడీ కేంద్రాలకు సరుకులు
- వార్తపై స్పందించిన ఐసీడీఎస్ సూపర్వైజర్ సిహెచ్ నాగరాణి
- సమస్యను వెలుగులోకి తెచ్చిన జనంసాక్షి ప్రతినిధులకు స్థానికుల అభినందనలు

మాడుగులపల్లి, నవంబర్ 23 (జనంసాక్షి):
ప్రజా సమస్యల పరిష్కారంలో జనంసాక్షి దినపత్రిక మరోసారి తన బాధ్యతను నిరూపించుకుంది మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందాల్సిన పోషకాహార సరుకుల పంపిణీలో తలెత్తిన అంతరాయంపై ఈ నెల 22న జనంసాక్షి లో పోషకాహార మాయాజాలం శీర్షికన ప్రచురితమైన పరిశోధనాత్మక కథనానికి సంబంధిత అధికారులు తక్షణమే స్పందించారు. జనంసాక్షి ప్రచురించిన కథనంపై ఐసీడీఎస్ సూపర్వైజర్ సిహెచ్ నాగరాణి తక్షణమే స్పందించి, మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, సిబ్బందితో ప్రత్యేకంగా జూమ్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనంసాక్షి కథనం ద్వారా క్షేత్రస్థాయి సమస్య తమ దృష్టికి వచ్చిందని, చిన్నారులకు అందాల్సిన నిత్యావసర సరుకులన్నింటినీ మంగళవారం నాటికి ప్రతి అంగన్వాడీ కేంద్రానికి చేరేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు సరుకుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వయంగా పర్యవేక్షిస్తామని ఆమె హామీ ఇచ్చారు సమస్యను ధైర్యంగా వెలుగులోకి తీసుకొచ్చిన జనంసాక్షి పత్రికకు, కథనం రాసిన జర్నలిస్టులకు మండల ప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు ప్రత్యేక అభినందనలు తెలిపారు అలాగే, పత్రికా కథనాన్ని సానుకూలంగా తీసుకుని తక్షణమే స్పందించిన ఐసీడీఎస్ సూపర్వైజర్ సిహెచ్ నాగరాణి చొరవను స్థానికులు ప్రశంసిస్తున్నారు హామీ ఇచ్చిన ప్రకారం మంగళవారం నాటికి అన్ని కేంద్రాలకు పూర్తిస్థాయిలో సరుకులు అందుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ఈరోజు కావలసిన సెంటర్లకు బియ్యం వచ్చాయని తెలిపారు.


మాడుగులపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో
పోషకాహార మాయాజాలం!
చిన్నారుల పొట్టకొడుతున్నదెవరు? ప్రభుత్వమా.. అధికారులా?
సరుకులు రావడం లేదంటూ సిబ్బంది చేతులెత్తివేత
వివరణ కోరితే ఫోన్ ఎత్తని ఐసీడీఎస్ అధికారులు.. నిలువెత్తు నిర్లక్ష్యం!
22 Nov 2026 · Page 1
https://epaper.janamsakshi.org/clip/582721



అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి

సంక్షేమ పథకాలు అందాలి

దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలు పరిష్కరించాలి : ఐటీడీఏ పీవో బి.రాహుల్

ప్రొబేషనరీ డీఎస్పీలకు ఆరు నెలల క్షేత్రస్థాయి శిక్షణ

సమగ్ర అవగాహన, నైపుణ్యం సాధించాలని జిల్లా ఎస్పీ నరసింహ సూచన

సూర్యాపేట(జనంసాక్షి):
రాష్ట్రంలో నూతనంగా డీఎస్పీలుగా నియమితులైన అధికారులకు క్షేత్రస్థాయిలో పోలీసు విధుల నిర్వహణపై ఆరు నెలల పాటు శిక్షణలో భాగంగా సూర్యాపేట జిల్లాకు ముగ్గురు ప్రొబేషనరీ డీఎస్పీలను కేటాయించారు. ఈ క్రమంలో భూసా ఉదయ్ కిరణ్, అల్మాస్ ఫాతిమా, ఖడావత్ రోజాబాయ్ శిక్షణ నిమిత్తం జిల్లాకు కేటాయించబడ్డారు. ఈ సందర్భంగా ముగ్గురు ప్రొబేషనరీ డీఎస్పీలు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నరసింహ మర్యాదపూర్వకంగా కలిసి విధుల్లో చేరేందుకు రిపోర్ట్ చేశారు. **వార్తా లోపలి పేజీలో**




చింతకాని మండలంలో
రేషన్ బియ్యం అక్రమ దందా

- పేదల ఆకలి తీర్చాల్సిన బియ్యంపై అక్రమార్కుల కన్ను!
- కార్డుదారులకు బియ్యానికి బదులు నగదు ఆశ చూపుతున్నారనే ఆరోపణలు
- బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారంటూ విమర్శలు..
- అధికారుల పర్యవేక్షణ ఏదీ?

చింతకాని , నవంబర్ 23 (జనంసాక్షి)
చింతకాని మండలంలోని పలు గ్రామాల్లో రేషన్ బియ్యం పంపిణీ వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న బియ్యం కొందరి అక్రమ సంపాదనకు మార్గంగా మారుతున్నాయి అని పేదలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అర్హులైన కార్డుదారులకు పంపిణీ చేయకుండా, బియ్యం ఇవ్వకుండానే డబ్బుల ఆశ చూపడం, ప్రభుత్వ బియ్యాన్ని పక్కదారి పట్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో **మిగతా 2లో**

తెలంగాణ ఉద్యమానికి ఖమ్మం గడ్డ స్ఫూర్తి

- ఖమ్మం గడ్డపై దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహించాలి
- పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి
- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపు

ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 23 (జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు అంకురార్పణ జరిగిన ఖమ్మం గడ్డపై నవంబర్ 29న నిర్వహించనున్న 'దీక్షా దివస్' కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా, ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్ర, నాటి పోరాట ఘట్టాలను గుర్తుచేశారు.ఖమ్మం నుంచే ఉద్యమానికి కీలక మలుపు'కేసీఆర్ చచ్చుడో.. తెలంగాణ వచ్చుడో' అనే నినాదంతో కేసీఆర్ చేపట్టిన **మిగతా 2లో**



చింతకాని మండలంలో రేషన్ బియ్యం పక్కదారి!



రేషన్ కార్డులు ఉన్నప్పటికీ కొంతమంది లబ్ధిదారులకు సక్రమంగా బియ్యం అందడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్డుదారులకు బియ్యం పంపిణీ చేయకుండా డబ్బులు ఆశ చూపడం, బియ్యం తీసుకోకపోతే నగదు ఇస్తామంటూ ప్రలోభాలకు గురిచేయడం, ప్రభుత్వ బియ్యాన్ని బయటకు తరలించి అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.రేషన్ దుకాణాలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యాన్ని అర్హులైన లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందించాల్సి ఉండగా, కొందరు డీలర్లు పంపిణీలో అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. పేదలకు అందాల్సిన బియ్యం బ్లాక్ మార్కెట్‌కు చేరుతుంటే, మరోవైపు అర్హులైన లబ్ధిదారులు తమకు రావాల్సిన రేషన్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం రేషన్ పంపిణీలో పారదర్శకత కోసం బయోమెట్రిక్, డిజిటల్ విధానాలను అమలు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అక్రమాలకు అడ్డుకట్ట పడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రేషన్ దుకాణాల్లో నిల్వ ఉన్న బియ్యం, పంపిణీ చేసిన సరుకుల వివరాలు, కార్డుదారులకు అందిన పరిమాణంపై అధికారులు సమగ్రంగా తనిఖీలు నిర్వహిస్తే అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు చింతకాని మండలంలోని పలు గ్రామాల్లో రేషన్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. బియ్యం నిల్వలు, పంపిణీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, రేషన్ కార్డుదారులకు బియ్యం ఇవ్వకుండా డబ్బుల ఆశ చూపుతున్నారని, ప్రభుత్వ బియ్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారని వస్తున్న ఆరోపణలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. పేదల ఆకలి తీర్చాల్సిన రేషన్ బియ్యం అక్రమ వ్యాపారానికి వేదిక కాకుండా, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం కేటాయించిన బియ్యం పూర్తిస్థాయిలో అందేలా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అక్రమాలకు పాల్పడే డీలర్లపై చర్యలు తీసుకుని ప్రజా పంపిణీ వ్యవస్థపై పేదలకు నమ్మకం కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

తహసీల్దార్ వివరణ కరువు :

ఈ విషయంపై తహసీల్దార్‌ను వివరణ కోరేందుకు పలుమార్లు ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ, తహసీల్దార్ ఫోన్‌కు స్పందించలేదు. సంబంధిత అంశంపై అధికారిక వివరణ తెలుసుకునేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

తెలంగాణ ఉద్యమానికి ఖమ్మం గడ్డ స్ఫూర్తి



ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి కీలక మలుపుగా నిలిచిందని పువ్వాడ పేర్కొన్నారు. వరంగల్‌లో దీక్ష చేపడితే ఉత్తర తెలంగాణలో ఉద్యమం మరింత ఉధృతమవుతుందనే ఉద్దేశంతో నాటి సమైక్య ప్రభుత్వం కేసీఆర్‌ను బలవంతంగా ఖమ్మంకు తరలించిందన్నారు. అయితే ఖమ్మం ప్రజలు ఉద్యమానికి అండగా నిలిచారని, టీఆర్ఎస్ శ్రేణులతో పాటు వామపక్ష పార్టీలు, సీపీఐ, సీపీఐ ఎంఎల్ వంటి శక్తులు దీక్షకు మద్దతు తెలిపాయని గుర్తుచేశారు. దీక్ష సమయంలో బలవంతంగా సెలైన్ ఎక్కించే ప్రయత్నాలను కేసీఆర్ ప్రతిఘటించారని, ఈ పోరాటం కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రకటన చేసే దిశగా కదిలించిందన్నారు.ఉద్యమ త్యాగాలను భావితరాలకు తెలియజేయాలితెలంగాణ సాధన కోసం ఎంతోమంది ప్రాణత్యాగాలు చేశారని, వారి పోరాటాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. శ్రీకాంతాచారి త్యాగాన్ని, శంకరమ్మ పోరాటాన్ని ప్రస్తావిస్తూ ఉద్యమకారులపై తుపాకులు ఎక్కుపెట్టిన చరిత్ర ఉన్నవారు నేడు తెలంగాణ ఉద్యమ త్యాగాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు.కేసీఆర్ హయాంలో అభివృద్ధికి ప్రాధాన్యం[ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ కీర్తి ప్రతిష్ఠలు పెరిగాయని, తెలంగాణ అభివృద్ధి ప్రపంచానికి తెలిసిందని పువ్వాడ అన్నారు. 371(డి) రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా స్థానికులకు విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు లభించాయని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు, సీతారామ ఎత్తిపోతల పథకాల ద్వారా తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు.సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడంలో నిర్లక్ష్యంసీతారామ ప్రాజెక్టును తామే నిర్మించినట్లు ప్రచారం చేసుకున్న ప్రస్తుత ప్రభుత్వం మూడేళ్లు గడిచినా పనులు పూర్తి చేయలేదని పువ్వాడ విమర్శించారు. బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించకపోవడం, పనులను ముందుకు తీసుకెళ్లకపోవడం వల్ల ఖమ్మం జిల్లాకు అన్యాయం జరుగుతోందన్నారు. ఖమ్మం నియోజకవర్గానికి దీక్షా దివస్ నిర్వహణలో ప్రత్యేక బాధ్యత ఉందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో నాయకులు కూరాకుల నాగభూషణం, ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, కర్నాటి కృష్ణ, బచ్చు విజయ్ కుమార్, ఖమర్, వీరు నాయక్, గుత్తా రవి, మెంతుల శ్రీశైలం, పొన్నం వెంకటేశ్వర్లు, బత్తుల మురళి, పిన్ని కోటేశ్వరరావు, ఎండీ పాషా, షకీనా, ఊర్మిళతో పాటు మాజీ కార్పొరేటర్లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

రూ.15 వేల జరిమానా విధించిన న్యాయస్థానం

హాలియా, నవంబరు 23 జనం సాక్షి:

అప్పు తిరిగి చెల్లించే విషయంలో తలెత్తిన వివాదంతో వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. అంతేకాకుండా రూ.15 వేల జరిమానా చెల్లించాలని ఆదేశిస్తూ నల్గొండ లోని ప్రత్యేక న్యాయస్థానం సోమవారం తీర్పు వెలువరించింది.హాలియా పట్టణానికి చెందిన యానక ప్రభాకర్ (34) వద్ద టేకి సురేష్ రూ.30 వేల అప్పు తీసుకున్నాడు. ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించే విషయంలో ఇద్దరి మధ్య వివాదం ఏర్పడింది. ఈ క్రమంలో వ్యక్తిగత కక్ష పెంచుకున్న సురేష్.. 2020 సెప్టెంబరు 24న ప్రభాకర్‌ను హాలియా శివారులోని ఎన్ఎస్పీ ఎడమ కాలువ వంతెన వద్దకు తీసుకెళ్లి సుత్తితో తలపై పలుమార్లు కొట్టి హత్య చేశాడు.మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు హాలియా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నేరం జరిగిన ప్రాంతంలోని నిఘా కెమెరాల దృశ్యాలు, ఫోన్ సంభాషణల వివరాలు, శాస్త్రీయ ఆధారాలు, హత్యకు ఉపయోగించిన సుత్తి తదితర కీలక సాక్ష్యాలను సేకరించారు. అనంతరం న్యాయస్థానంలో నిందితుడిపై అభియోగపత్రం దాఖలు చేశారు.కేసు విచారణలో నేరం రుజువు కావడంతో నల్గొండ ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం న్యాయమూర్తి ఎన్. రోజా రమణి తీర్పు వెల్లడించారు. భారతీయ శిక్షాస్మృతిలోని 302వ సెక్షన్ కింద జీవిత ఖైదు, ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నిరోధక చట్టంలోని 3(2)(వీ) సెక్షన్ కింద మరో జీవిత ఖైదు, దివ్యాంగుల హక్కుల పరిరక్షణ చట్టంలోని 92(ఎ) సెక్షన్ కింద ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించారు. వీటితోపాటు మొత్తం రూ.15 వేల జరిమానా విధిస్తూ, అన్ని శిక్షలను ఏకకాలంలో అమలు చేయాలని ఆదేశించారు.ఈ కేసులో అప్పటి హాలియా ఎస్సై జె. శివకుమార్, అప్పటి సీఐ పి. వీర రాఘవులు, అప్పటి మిర్యాలగూడ ఉప పోలీసు అధికారి వై. వెంకటేశ్వర్‌రావు దర్యాప్తు నిర్వహించారు. ప్రభుత్వ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్. శోభారాణి వాదనలు వినిపించారు.ప్రస్తుతం హాలియా సీఐ ఎస్. రాఘవరావు, ఎస్సై బి. సాయి ప్రశాంత్, మిర్యాలగూడ ఉప పోలీసు అధికారి జి. రవి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కేసు విచారణకు అవసరమైన సహకారం అందించారు.నేరస్థులకు చట్ట ప్రకారం శిక్ష పడేలా జిల్లా పోలీసులు పకడ్బందీగా దర్యాప్తు కొనసాగిస్తున్నారని పోలీసులు తెలిపారు.

తుమ్మలచెరువును నింపకుండా ఇతర ప్రాంతాలకు నీళ్ల తరలింపా?

స్థానిక రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం, కోడి అమరేందర్ హెచ్చరిక

అశ్వాపురం నవంబర్ 23 (జనంసాక్షి):



మారెళ్లపాడు ప్రాజెక్టు నుంచి నీటి విడుదల ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా తుమ్మలచెరువు నింపకపోవడంపై బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన మారెళ్లపాడు ప్రాజెక్టును సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారెళ్లపాడు ప్రాజెక్టుకు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు హయాంలో శంకుస్థాపన చేసి పనులు పూర్తి చేశారని పేర్కొన్నారు. అయితే ప్రాజెక్టు ప్రారంభోత్సవాలు చేసి హామీలు ఇచ్చిన ప్రస్తుత ప్రభుత్వం స్థానిక రైతులకు సాగునీరు అందించడంలో విఫలమైందని విమర్శించారు. తుమ్మలచెరువును నింపకుండా ఇతర ప్రాంతాలకు నీటిని తరలించడం స్థానిక రైతులకు అన్యాయం చేయడమేనన్నారు.తక్షణమే తుమ్మలచెరువును నింపి స్థానిక రైతులకు సాగునీరు అందించాలని, లేనిపక్షంలో బీజీ కొత్తూరు వద్ద మోటార్లను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. రేగా కాంతారావు నాయకత్వంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు దైదా నారాయణరెడ్డి, ఈదర సత్యనారాయణ, కంచుగట్ల వీరభద్రం, చిలకా వెంకటరామయ్య, కోండ్రు సోమయ్య, బొల్లినేని గణేష్, గద్దాల రామకృష్ణ, చల్లా రాజేష్, నజీర్ షోను, గజ్జి లోహిత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలచెరువును నింపకుంటే మోటార్ల దిగ్బంధం తప్పదు!

•మారెళ్లపాడు ప్రాజెక్టు నీళ్లు స్థానిక రైతులకు అందించాలి..

•నెల రోజులు గడిచినా చెరువును నింపకపోవడంపై రైతుల ఆగ్రహం..

అశ్వాపురం నవంబర్ 23 (జనంసాక్షి):



మారెళ్లపాడు ప్రాజెక్టు ద్వారా తుమ్మలచెరువును పూర్తిస్థాయిలో నింపి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని తుమ్మల చెరువు ఆయకట్టు రైతులు డిమాండ్ చేశారు. సోమవారం రామచంద్రపురంలో నిర్వహించిన సమావేశంలో రైతులు మాట్లాడుతూ.. మారెళ్లపాడు ప్రాజెక్టు నుంచి తుమ్మలచెరువుకు నీటిని విడుదల చేసి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు చెరువును పూర్తిస్థాయిలో నింపకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రాజెక్టు నిర్మాణ సమయంలో తుమ్మలచెరువుకు నీరందిస్తామని ఇచ్చిన హామీలు ఆచరణలో అమలుకావడం లేదని విమర్శించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వచ్చినప్పుడల్లా ఆయన నియోజకవర్గానికి నీటిని తరలించడంపై చూపుతున్న శ్రద్ధ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకు నీరందించడంలో ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. మారెళ్లపాడు ప్రాజెక్టు నిర్మించి తుమ్మలచెరువును నింపుతామని చెప్పిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే తుమ్మలచెరువును పూర్తిస్థాయిలో నింపాలని, లేనిపక్షంలో బీజీ కొత్తూరు సమీపంలోని మోటార్లను దిగ్బంధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు బద్దం సమ్మిరెడ్డి, మద్ది కృష్ణారెడ్డి, తెల్లం నాగేశ్వరరావు, బద్దం వెంకటరెడ్డి, సూర్య, ఒగ్గుల గురవయ్య, తూము వీరమల్లు, కొనసోత్ వీరయ్య, బద్దం నారాయణరెడ్డి, కావటి శ్రీను తదితర రైతులు పాల్గొన్నారు.

అత్యాధునిక, క్లిష్ట శస్త్రచికిత్సలకు చిరునామాగా పాల్వంచ సీహెచ్‌సీ!

వైద్య నైపుణ్యానికి నిలువుటద్దం.. మోకాలి మార్పిడిలో పాల్వంచ సీహెచ్‌సీ హ్యాట్రిక్

కొత్తగూడెం క్రైమ్, నవంబర్23 (జనం సాక్షి);

ప్రభుత్వ వైద్యరంగంలో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు చేరువ చేయడంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరోసారి ప్రత్యేకతను చాటుకుంది. అనేక ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్వహించేందుకు వైద్యులు సైతం వెనుకాడే అత్యంత నైపుణ్యం అవసరమైన మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలను పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) వైద్య బృందం వరుసగా విజయవంతంగా నిర్వహిస్తోంది. ఇప్పటికే రెండు శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేయగా, తాజాగా మూడో కేసును కూడా విజయవంతంగా నిర్వహించి హ్యాట్రిక్ సాధించింది. ఈ తరహా వినూత్న వైద్య సేవలకు గతంలోనే ఆసుపత్రికి రాష్ట్రస్థాయి అవార్డు లభించడం విశేషం.

కొత్తగూడెంలోని రామాంజనేయ కాలనీకి చెందిన కటికల నాగేంద్రమ్మ (60) గత రెండేళ్లుగా కుడి మోకాలి తీవ్రమైన నొప్పితో బాధపడుతున్నారు. ఆమెకు పాల్వంచ సీహెచ్‌సీలో టోటల్ నీ రీప్లేస్‌మెంట్ (Total Knee Replacement – TKR) శస్త్రచికిత్సను ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వరుణ్ కుమార్ విజయవంతంగా నిర్వహించారు. అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ రామ్ ప్రసాద్ అనస్థీషియా సేవలు అందించారు. ఆర్ఎంఓ డాక్టర్ సోమరాజు దొర సమన్వయం, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. ముక్కంటేశ్వరరావు పర్యవేక్షణలో శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది.ఇదే ఆసుపత్రిలో ఇటీవల మరో క్లిష్టమైన హైరిస్క్ గర్భిణీ కేసును కూడా వైద్య బృందం సమర్థవంతంగా నిర్వహించి తల్లీబిడ్డ ఇద్దరినీ క్షేమంగా కాపాడింది. అత్యవసర పరిస్థితుల్లోనూ వైద్య నైపుణ్యం, సమయస్ఫూర్తితో చికిత్స అందించి సురక్షిత ప్రసవం చేయడం ఆసుపత్రిలో అందుతున్న నాణ్యమైన వైద్య సేవలకు మరో నిదర్శనంగా నిలిచింది. ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలతో పాటు గైనకాలజీ విభాగంలోనూ క్లిష్టమైన కేసులను విజయవంతంగా నిర్వహించడం పాల్వంచ సీహెచ్‌సీ వైద్య బృందం సామర్థ్యాన్ని చాటుతోంది.

ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. ముక్కంటేశ్వరరావు మాట్లాడుతూ.. ఆసుపత్రిలో పనిచేస్తున్న అంకితభావం కలిగిన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగుల సమష్టి కృషి వల్లే ఇలాంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించగలుగుతున్నామని తెలిపారు. వైద్య బృందం నిబద్ధత, సేవాభావమే ఆసుపత్రి సాధిస్తున్న విజయాలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు.

డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు మాట్లాడుతూ.. సీహెచ్‌సీ స్థాయిలోనే ఇంతటి అత్యున్నత నైపుణ్యం అవసరమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించడం ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది అంకితభావానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ వైద్య బృందాలు సమర్థవంతంగా పనిచేస్తే పేద ప్రజలకు కూడా అత్యాధునిక వైద్య సేవలు అందించవచ్చని పాల్వంచ సీహెచ్‌సీ నిరూపిస్తోందని ప్రశంసించారు. ఇదే మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను ప్రైవేటు ఆసుపత్రిలో చేయించుకుంటే సుమారు రూ.1.50 లక్షల వరకు ఖర్చయ్యేదని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికిత్స అందడం ద్వారా రోగికి భారీ ఆర్థిక భారం తప్పిందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న పాల్వంచ సీహెచ్‌సీ వైద్యులు, సిబ్బందిని అభినందించారు. నమ్మకంతో వచ్చాం.. కుటుంబ సభ్యులు గతంలో ఇదే ఆసుపత్రిలో నిర్వహించిన మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు



విజయవంతం కావడం, వైద్యులపై నమ్మకం కలగడంతో తమ కుటుంబ సభ్యురాలికి కూడా ఇక్కడే శస్త్రచికిత్స చేయించుకోవాలని నిర్ణయించుకున్నామని రోగి కుటుంబ సభ్యులు తెలిపారు. తమకు నాణ్యమైన వైద్య సేవలు అందించిన పాల్వంచ ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని నిరూపిస్తూ, ప్రజల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థపై నమ్మకాన్ని మరింత పెంచేలా పాల్వంచ సీహెచ్‌సీ వైద్య బృందం చేస్తున్న కృషి అభినందనీయమని ప్రజలు కొనియాడారు.

అంగడిపేట ఎక్స్‌రోడ్డులో ఘనంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు

బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ శ్రేణులు

పి.ఏ.పల్లి,నవంబర్ 23 (జనంసాక్షి):

పి.ఏ.పల్లి మండలం అంగడిపేట ఎక్స్‌రోడ్డులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు,జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మాదా సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేసి రమావత్ రవీంద్ర కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.పి.ఏ.పల్లి మండలంలోని బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు ఆడెపు నగేష్,రాయనబోయిన శ్రీను,హనుమ నాయక్,కిషన్ నాయక్,మండల ముఖ్య నాయకులు బొడ్డుపల్లి మహేందర్,కృష్ణా రెడ్డి,కర్నాటి రవి,బొల్లిగొర్ల కొండల్, దామోదర్,డీలర్ శ్రీను, లోకేష్,గోవర్ధన్, ప్రభాకర్,శ్రీను, కోటేష్,నేనావత్ కృష్ణ,అనిల్,మణిపాల్,సాయి,కార్యకర్తలు,గ్రామ శాఖ అధ్యక్షులు,వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన పార్టీ శ్రేణులు వేడుకల్లో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.



సంక్షేమ హాస్టళ్లలో సెంట్రలైజేషన్, ఎఫ్ఆర్ఎస్

విధానాలను ఉపసంహరించుకోవాలి

పాత కొనుగోలు విధానాన్ని కొనసాగించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్

దేవరకొండ, నవంబర్ 23 (జనంసాక్షి):

సంక్షేమ హాస్టళ్లలో సెంట్రలైజ్డ్ కొనుగోలు విధానం, ఎఫ్ఆర్ఎస్ అమలుతో విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రీకృత కొనుగోలు విధానంలో అధిక ధరలకు నాసిరకం సరుకులు సరఫరా అవుతున్నాయని, దీనివల్ల విద్యార్థులకు మెనూ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. పాత జిల్లా స్థాయి కొనుగోలు విధానాన్ని కొనసాగించాలని, సరుకుల కొరత ఉన్నప్పుడు ప్రైవేట్ కొనుగోళ్లకు అనుమతించాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఆర్ఎస్ అమలుకు సిబ్బందికి ప్రత్యేక మొబైల్ ఫోన్లు అందించాలని, సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే విద్యార్థులను ఐక్యం చేసి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, శభావత్ వినోద్, నేతళ్ళ జయరాం, మనోజ్, సుందర్, ఆకాష్, అనూష, అశ్విని, శ్వేత, కళ్యాణి, వసుంధర తదితరులు పాల్గొన్నారు.





జననేత రవీంద్ర కుమార్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

- శాలువాతో సన్మానించి ఆక్సిజన్ మొక్కను అందజేసిన

గుడిపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు

పి.ఏ.పల్లి,నవంబర్ 23(జనంసాక్షి):

నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని గుడిపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.సిఎస్ ఫౌండేషన్ చైర్మన్,మండల బీఆర్ఎస్ యువ నాయకులు గోలి గిరి ఆధ్వర్యంలో నాయకులు రవీంద్ర కుమార్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా ఆక్సిజన్ మొక్కను అందజేశారు.రమావత్ రవీంద్ర కుమార్ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని,ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజల ఆదరాభిమానాలతో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని,ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండల బీఆర్ఎస్ యువ నాయకులు గోలి గిరితో పాటు మండల నాయకులు రమావత్ మధుసూదన్ నాయక్,గజ్జల మధుసూదన్ రెడ్డి,బోయినపల్లి రాఘవేంద్రరావు,బొడ్డుపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు

బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కటింగ్.. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

దేవరకొండ, నవంబర్ 23 (జనంసాక్షి):

దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలను సోమవారం దేవరకొండ నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రవీంద్ర కుమార్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు, నీల రవికుమార్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, కౌన్సిలర్ పొట్ట మధు, ముత్యాల రవి, జనీబాబా, ఇలియాస్ పటేల్, పాత్లావత్ లక్ష్మణ్, మకాం చంద్రమౌళి, జమీర్ బాబా, మాడెం రాములు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



జనంసాక్షి

25న ఉచిత కంటి వైద్య శిబిరం

సూర్యాపేట(జనంసాక్షి):

జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 25న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదగాని నాగేశ్వర రావు,శనగలయాదగిరిసోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ కంటి హాస్పిటల్, సూర్యాపేట వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు, అర్హులైన రేషన్ కార్డు కలిగిన వారు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామ విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణిలో వినతి



రామన్నపేట, నవంబర్ 23 (జనంసాక్షి):

మునిపంపుల గ్రామంలో దీర్ఘకాలంగా పేరుకుపోయిన విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం అధికారులను కోరారు. గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామవ్యాప్తంగా విద్యుత్ సమస్యలపై ప్రత్యేక సర్వే నిర్వహించి, గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం మండల స్థాయి ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలి.కొత్త స్తంభాలు అవసరమైన ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేసి విద్యుత్ వైర్లు అమర్చాలి.వీధులకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను పక్కకు మార్చాలి.విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతున్న ప్రాంతాల్లో మిడిల్ పోల్స్ ఏర్పాటు చేయాలి. బజార్లలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను జనసంచారం లేని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.

థర్డ్ వైర్ లేకపోవడంతో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూ విద్యుత్ వృథా అవుతున్నందున, థర్డ్ వైర్ లేని ప్రాంతాల్లో స్తంభాలను ఏర్పాటు చేయాలని అనే వివరాలతో కూడిన సమగ్ర నివేదికను, ఆయా ప్రాంతాల లొకేషన్లతో సహా అధికారులకు అందజేశారు.గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న వైర్లు తదితర సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి, నిధులు కేటాయించి పనులు చేపట్టాలని సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు యాదాసు లక్ష్మణ్, మేకల రాములు, మేకల జలేందర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ మరింత బలోపేతం

జాజిరెడ్డిగూడెం (జనంసాక్షి):

తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి బీఎం సందీప్ సారథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కానుందని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ తెలిపారు. ?తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా నియమితులై తొలిసారి సోమవారం హైదరాబాద్‌కు వచ్చిన బీఎం సందీప్‌ను సన్మానించారు. ?సందీప్ నాయకత్వంలో పనిచేస్తూ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.





ఐటీడీఏ హామీలు అమలు చేయాలి

రెండో విడత రిలే దీక్షలు ప్రారంభం

న్యాయ కళాశాల మంజూరు చేయాలి.. ఆదివాసీల భూ సమస్యలు పరిష్కరించాలి.

భద్రాచలం నవంబర్ 23 (జనంసాక్షి)

ఐటీడీఏ అధికారులు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోకపోవడంతో గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివాసీలు మరోసారి ఆందోళన బాట పట్టారు. భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం ఎదుట సోమవారం రెండో విడత రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఆదివాసీలకు న్యాయ కళాశాల మంజూరు చేయడంతో పాటు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న గిరిజనుల భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. గతంలో ఇదే సమస్యలపై 22 రోజుల పాటు రిలే దీక్షలు నిర్వహించి ఐటీడీఏ పీవోకు వినతిపత్రం అందించినప్పటికీ ఎలాంటి పరిష్కారం లభించలేదని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు హామీలు ఇచ్చి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా స్పందించి ఆదివాసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అలాగే సర్వే నంబర్లు 121, 83లోని ప్రభుత్వ భూములను పరిరక్షించాలని, ఆయా భూముల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు దశలవారీగా ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ దీక్షల్లో గోండ్వానా సంక్షేమ పరిషత్ ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సోందే వీరయ్య, సున్నం సుబ్బయ్య, ఉకే ముత్తేశ్వరరావు, పాయం సన్యాసి, కారం సాయమ్మ, పి. లక్ష్మి, పి. తిరుపతమ్మ, పి. నరసమ్మ, పి. రామ్ అక్క, కె. సమ్మయ్య, ఏ. నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యం

సర్పంచ్ బైరెడ్డి సత్యనారాయణ



గుర్రంపోడు నవంబర్ 23 (జనంసాక్షి)

గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవితబీమా పథకాన్ని గ్రామ సర్పంచ్ బైరెడ్డి సత్యనారాయణ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, కుటుంబ పెద్దకు ఏదైనా ఆపద సంభవించినప్పుడు ఆ కుటుంబానికి అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కొండ్రపల్లి గిరి, పంచాయతీ కార్యదర్శి తలారి యాదయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ యాదయ్య పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, నాయకులు మేకల నర్సింహా, బొడ్డుపల్లి హన్మంత్, గుర్రం సత్తయ్య తదితరులు హాజరై కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు.

తండ్రి, తాత మరణాలతో మనస్తాపం

యువకుడి ఆత్మహత్య

బూర్గంపహాడ్ నవంబర్ 23 (జనంసాక్షి)

కుటుంబంలో వరుస మరణాలు ఆ యువకుడిని తీవ్ర మనోవేదనకు గురిచేశాయి. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాద ఘటన బూర్గంపహాడ్ మండలం సారపాక రాజీవ్‌నగర్‌లో సోమవారం జరిగింది. బూర్గంపహాడ్ ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజీవ్‌నగర్‌కు చెందిన బాదె భానుప్రకాశ్ (27) సోమవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరివేసుకున్నాడు. ఉదయం కుటుంబ సభ్యులు గుర్తించే సమయానికి అతను మృతిచెంది ఉన్నాడు. భానుప్రకాశ్ సారపాక ఐటీసీ పీఎస్పీడీలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గతంలో తండ్రి మరణించగా, ఇటీవల తాత కూడా అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ వరుస విషాదాలతో తీవ్ర మనస్తాపానికి గురైన భానుప్రకాశ్ మద్యానికి బానిసైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై మేడ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాఠాలు చెప్పని పంతులమ్మపై చర్యలు తీసుకోండి

ప్రజావాణిలో ఎంపీడీవోకు విద్యార్థుల తల్లిదండ్రుల వినతి

ఫోన్లు, ముచ్చట్లతోనే కాలక్షేపం చేస్తున్నారని ఆరోపణ

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 23 (జనంసాక్షి):



పాఠాలు చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్న పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యురాలిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవోకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ.. హెచ్ఎం పాఠశాలకు వచ్చినప్పటి నుండి పిల్లలకు చదువు చెప్పడం మానేసి, నిత్యం ఫోన్లలో మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన (ఎండీఎం) కార్మికులతో ముచ్చట్లు పెడుతూ కాలక్షేపం చేస్తున్నారని ఆరోపించారు. కనీసం పరిపాలనా పనులు కూడా చేయడం లేదని, ఇటీవల పూర్వ విద్యార్థులు బోనఫైడ్ సర్టిఫికెట్ల కోసం వచ్చి తీవ్ర ఇబ్బందులు పడగా వేరే ఉపాధ్యాయులు ఇవ్వాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయురాలి తీరు వల్ల తమ పిల్లలకు కనీసం చదవడం, రాయడం కూడా రావడం లేదని, నాణ్యమైన విద్య అందక భవిష్యత్తు నష్టపోతున్నారని వాపోయారు. ఈ విషయంపై సెప్టెంబర్ 7న మొదటిసారి ఫిర్యాదు చేసినా, ఎంఈవో హెచ్ఎంకే వత్తాసు పలుకుతూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. మండల ఉన్నతాధికారులు ఈ విచారణను ఎంఈవోకు అప్పగించకుండా, స్వయంగా పాఠశాలను సందర్శించి నిష్పక్షపాతంగా విచారణ జరిపి హెచ్ఎంను పాఠశాల నుండి తొలగించాలని తల్లిదండ్రులు కోరారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం వద్దు

- ప్రజా సమస్యలను నిర్ణీత గడువులో పరిష్కరించాలి
- అధికారులకు సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ ఆదేశం

భద్రాచలం నవంబర్ 23 (జనంసాక్షి)

ప్రజావాణిలో ప్రజలు సమర్పించే దరఖాస్తులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా, ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సోమవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని వివిధ మండలాల ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. రెవెన్యూ సమస్యలు, పింఛన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతో పాటు ఇతర సమస్యలపై ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖాధికారులకు పంపించి, వాటిపై వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించి, ఎలాంటి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే అధికారుల ప్రాధాన్యత కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఏవో భగవాన్‌రెడ్డి, నాయబ్ తహసీల్దార్ వినయ్ శీల శ్రీరామ్, భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలి

దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలు పరిష్కరించాలి : ఐటీడీఏ పీవో బి.రాహుల్

భద్రాచలం నవంబర్ 23 (జనంసాక్షి)

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి చేరేలా సంబంధిత శాఖల యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సూచించారు. గిరిజనులు సమర్పించే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాలని ఆదేశించారు. సోమవారం భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో మారుమూల ఆదివాసీ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి పీవో అర్జీలను స్వీకరించారు. సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్‌డీసీ ఆనంద్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ డీడీ, గురుకులాల ఆర్సీవో అరుణకుమారి, ఈఈ మధుకర్ సమక్షంలో వివిధ సమస్యలపై వచ్చిన వినతులను సంబంధిత అధికారులకు పంపించారు. ప్రతి అర్జీపై తగిన పరిశీలన జరిపి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గిరిజనులు వ్యక్తిగత సమస్యలు, భూ వివాదాలు, అటవీ హక్కుల గుర్తింపు పత్రాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, పోడు భూములకు సంబంధించిన పట్టాలపై



రైతుబంధు, రుణ సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై వినతులు అందజేశారు. నిరుపేద గిరిజనులకు స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థిక చేయూత, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం, ఉన్నత చదువులకు ఆర్థిక భృతి కల్పించాలని కోరారు.

అలాగే వ్యవసాయానికి విద్యుత్ కనెక్షన్లు, బోర్లు, మోటార్లు, పంట పొలాలకు మూడు ఫేజ్ విద్యుత్ సౌకర్యం, సోలార్ పంపుసెట్ల ఏర్పాటు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉపాధి పొందేందుకు శిక్షణ, ఒంటరి మహిళలు, వితంతువులకు పింఛన్లు, చిరు వ్యాపారాల కోసం రుణాలు మంజూరు చేయాలని దరఖాస్తులు సమర్పించారు. గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడం, ఇసుక సొసైటీల సమస్యలు పరిష్కరించడం తదితర అంశాలు కూడా పీవో దృష్టికి తీసుకొచ్చారు. గిరిజన దర్బార్‌లో స్వీకరించిన ప్రతి అర్జీని ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయడంతో పాటు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నామని పీవో తెలిపారు. అర్హతలను బట్టి విడతలవారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో పవర్ వేణు, పీవీటీజీ అధికారి గన్యా, ఎల్‌టీఆర్ డీటీ మణిధర్, మేనేజర్ ఆదినారాయణ, హౌసింగ్ ఏఈ హేమంత్, హెచ్‌ఈవో కృష్ణయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనసూయ, వివిధ శాఖల సిబ్బంది మోహన్, విజయ్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

పట్టభద్రుల ఓటరు నమోదును విజయవంతం చేయాలి:డాక్టర్ గడల శ్రీనివాస్

భద్రాచలం నవంబర్ 23 (జనంసాక్షి)

ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థి గెలుపునకు ప్రతి ఒక్క జనసైనికుడు, నాయకుడు, వీర మహిళ సమష్టిగా కృషి చేయాలని జనసేన పార్టీ ఉమ్మడి ఖమ్మం?నల్గొండ?వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకర్తల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం పార్టీ నాయకుడు బండి రాంప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర కన్వీనర్, మాజీ ఆరోగ్యశాఖ సంచాలకుడు డాక్టర్ గడల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతంలో ఓటరుగా నమోదు చేసుకోలేకపోయిన పట్టభద్రులకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పిస్తున్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లు గడుస్తున్నా నిరుద్యోగులకు



ఆశించిన స్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకుండా వారి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోందని విమర్శించారు. నిరుద్యోగులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జనసేన పార్టీ నిరంతరం ప్రభుత్వాన్ని నిలదీస్తుందని, సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన అభ్యర్థికి పట్టభద్రులు వేసే ప్రతి ఓటు ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకకు బలాన్నిస్తుందని పేర్కొన్నారు.భద్రాచలం నియోజకవర్గంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు బూత్ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు నాయకత్వాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ జనసేన పార్టీ పోటీ చేస్తుందని వెల్లడించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో ఎటపాక మండలం రాయనపేట ఎంపీటీసీగా జనసేన తరఫున విజయం సాధించిన కుర్నాల సత్యవతిని, ఎటపాక మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్‌తో పాటు మండల కమిటీ సభ్యులను డాక్టర్ గడల శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా మహిళా విభాగం ఆధ్వర్యంలో పలువురు జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు కుమారి తెలిపారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు రాము యాదవ్, బండారు శ్రీకాంత్, మారాసు గంగాధర్, కొమ్ము వెంకట్, పినపాక నియోజకవర్గ నాయకులు అంకబాబు కొసనా, నాచుపల్లి వెంకట్, నియోజకవర్గ సామాజిక మాధ్యమాల విభాగం ప్రతినిధి పొంది వంశీ, దేగల శివ, సాయి, నక్క సురేష్, వీర మహిళా విభాగం నాయకురాలు కుసుమ, ప్రశాంత్, రాపోల్ కుమారస్వామి తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శత వసంతాల విద్యావేత్త చుక్కా రామయ్య కి త్రివేణి

డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఘన సత్కారం

ఖమ్మం,(జనంసాక్షి) :



ప్రముఖ విద్యావేత్త, 'ఐఐటీ రామయ్య'గా సుపరిచితులైన చుక్కా రామయ్య శత సంవత్సర (100వ) పుట్టినరోజును పురస్కరించుకుని త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఆయనను నేరుగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామయ్యని శాలువాతో ఘనంగా సత్కరించి, పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. "త్రివేణి విద్యాసంస్థలకు మరువలేని.. మరపురాని.. ఆచార్య వరేణ్యులు" అంటూ గతంలో త్రివేణి విద్యాసంస్థల కార్యక్రమాలలో ఆయన పాల్గొన్న మధుర జ్ఞాపకాలతో రూపొందించిన ప్రత్యేక ఫోటో ఫ్రేమ్‌ను జ్ఞాపికగా అందజేశారు. అనంతరం డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. విద్యా రంగానికి చుక్కా రామయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని, ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు ఆయన మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. త్రివేణి విద్యాసంస్థల ప్రగతిలో ఆయన ప్రోత్సాహం, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొంటూ, భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్లకు పైగా సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయతో పని చేయాలి

సబ్-కలెక్టర్అజయ్ యాదవ్



కల్లూరు నవంబర్ 23(జనంసాక్షి)

కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతులను సబ్-కలెక్టర్ కి సమర్పించారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులు సేకరించారు, ప్రజల, తెలిపిన వివిధ సమస్యలను క్షుణ్ణంగా విన్నారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం సత్వర పరిష్కారం చూపాలని సబ్-కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా, బాధ్యతాయుతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదుపై తీసుకున్న చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందిస్తూ, ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ పనిచేయాలని స్పష్టం చేశారు.

భద్రాచలంలో వైభవంగా కార్తీక మాసం రెండో సోమవారం పూజలు

గోదావరిలో పుణ్యస్నానాలు.. ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, కార్తీక దీపారాధనలు

భద్రాచలం నవంబర్ 23 (జనంసాక్షి)

కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా భద్రాచలం పట్టణంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు గోదావరి నదికి చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించి, నదీ తీరంలో కార్తీక దీపాలు వెలిగిస్తూ భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. గోదావరి తీరంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, ఆంజనేయస్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి అర్చకులు చందనాభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మరోవైపు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనం కోసం తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరారు. సాధువుల మండపం, వెంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంతో పాటు పట్టణంలోని వివిధ శివాలయాల్లోనూ భక్తులు ప్రత్యేక పూజలు, దీపారాధనలు నిర్వహించారు. కార్తీక మాసం పవిత్రతను చాటుతూ భక్తులు ఉపవాస దీక్షలు, పూజలు, దీపారాధనల్లో పాల్గొనడంతో భద్రాచలం ఆలయాలు, గోదావరి నదీ తీరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు పట్టణమంతా భక్తుల సందడితో కళకళలాడింది.



రేమిడిచర్ల జడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థి షేక్ హుస్సేన్ సాహెబ్ సహాయంతో పాఠశాల అభివృద్ధి





ఎర్రుపాలెం, నవంబర్ 23 (జనంసాక్షి):
ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల, గ్రామంలోప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాముల వుతూ స్థానిక జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాలను దత్తత తీసుకోవడానికి ప్రముఖ దాత షేక్ హుస్సేన్ సాహెబ్ (కాంట్రాక్టర్) ముందుకు వచ్చారు. పేద కుటుంబంలో పుట్టిన హుస్సేన్ ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు రేమిడిచర్ల జెడ్. పి . హెచ్ .ఎస్. లో చదువుకొని ఖమ్మంలో ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేశారు. పూర్వ విద్యార్థిగా వి ద్యారంగ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలనే సదుద్దేశంతో తన సొంత గ్రామంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు సుమారు రూ.2లక్షలు విలువైన అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. ఇందులో భాగం గా పాఠశాలకు అవసరమైన పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం కింద రూ.5 వేలు, మొక్కల పెంపకంలో భాగంగా ఎర్రమట్టి తోలుకానికి రూ.40 వేలు, ప్రైవేట్ విద్యార్థుల తో పోటీ గా ఉండే విధంగా గ్రామంలో గల అన్ని స్కూల్ పిల్లలకు టీ షర్టు పంపిణీ కి రూ.25 వేలు, విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు సుమారుగా రూ.60 వేలు ఖర్చుతో వాటర్ ప్లాంట్ ను, పిల్లలకు ఆటల్లో ఎటువంటి దెబ్బలు తగలకుండా ఇసుకను రూ. 40 వేలు ఖర్చుతో తోలించటం వంటి సౌకర్యాలను కల్పించనున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు , గ్రామ ప్రజలు దాతను శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని, షేక్ హుస్సేన్ సాహెబ్ తో పాటుగా గ్రామ సర్పంచ్ కాపు వరప్రసాదరావు పాఠశాల పరిస్థితులను దాతకు చెప్పినందుకు గ పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ కాపు వరప్రసాద్ (స్టాలిన్) , ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాంబశివరావు , పాఠశాల యాజమాన్య కమిటీ (ఎఓఅ) సభ్యులు, గ్రామ పెద్దలు సామినేని చెన్నకేశవరావు సామినేని రామారావు , యనమందల శివన్నారాయణ, మెండగుదుల.వెంకయ్య , మెండగుదుల. శ్రీనివాసరావు , కుక్కల కోటేశ్వరావు , మాదల కృష్ణారావు , తూబాటి బాలకృష్ణ , సామినేని మురళి , రామిశెట్టి వెంకటేష్ , పులి ఉమా , పుచ్చకాయల విజయ్ , గరికపాటి రవి , బెజ్జం నాగ మల్లేశ్వరరావు బొల్లిపల్లి దుర్గారావు వార్డ్ నెంబర్లు గరికపాటి గరికపాటి రత్న కాంతు , గరికపాటి సామెల్ , ఎలకపాటి ప్రసన్నకుమార్ బుడుగల్లు ప్రకాశరావు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది అంగన్వాడీ టీచర్లు ఐకెపి నెంబర్లు పాల్గొన్నారు.

కరాటే కదనరంగంలో త్రివేణి విద్యార్థుల వీర విహారం



ఖమ్మం (జనంసాక్షి):
ఖమ్మంలోని ఉర్దూఘర్ షాదీఖానాలో నవంబర్ 22న నిర్వహించిన డబ్ల్యూఎఫ్ ఎస్కేఓ ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్-2026 పోటీల్లో ఖమ్మం త్రివేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. టీమ్ వెపన్ కటా విభాగంలో బి. కీర్తన, ఎ. యోగిత, పి. హర్షిత ప్రథమ స్థానం సాధించారు. టీమ్ కటా విభాగంలో: బి. ఆరాధ్య ప్రథమ స్థానం, ఎ. యోగిత, టి. శ్రీతిక ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. ఇండివిడ్యువల్ కటా విభాగంలో: ఎన్. భవిష్య, పి. బెనోని ప్రథమ స్థానాలు; బి. యువతేజ శ్రీ, డి. విఘ్నేశ్వర్ రెడ్డి ద్వితీయ స్థానాలు సాధించారు. కుమిటే విభాగంలో: డి. విఘ్నేశ్వర్ రెడ్డి, పి. చరిత్ జోయెల్, జె. జస్వంత్ ప్రథమ స్థానాలు సాధించి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ విద్యార్థుల విజయాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విజేతలను అభినందించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఉత్తమ శిక్షణ అందించిన కరాటే కోచ్ వీరన్నను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీకృష్ణ, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.

జగ్గారం సమీపంలో కారు బోల్తా..

సింగరేణి కార్మికుడికి స్వల్ప గాయాలు..



అశ్వాపురం నవంబర్ 23 (జనంసాక్షి):
అశ్వాపురం మండలం జగ్గారం సమీపంలో కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న సింగరేణి కార్మికుడికి స్వల్ప గాయాలైనట్లు సమాచారం. కారు అదుపుతప్పి బోల్తా పడటానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. రహదారి పరిస్థితులు సరిగా లేకపోవడం, మరో వాహనం అడ్డురావడం లేదా పొగమంచు కారణంగా ప్రమాదం జరిగిందా అనే కోణాలు చర్చనీయాంశంగా మారాయి. ప్రమాదానికి అసలు కారణాలు తెలియాల్సి ఉంది. పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

విద్యుత్ సమస్య ఏర్పడి కోళ్ల ఫారం దగ్ధం

రూ5లక్షలు నష్టం

జాజిరెడ్డిగూడెం నవంబర్ 23 (జనంసాక్షి)
మండల కేంద్రంలో బట్టమేకల రాంమ్మల్లుకు చెందిన కోళ్ల ఫారంనకు విద్యుత్ సరఫరాలో సమస్య ఏర్పడి సోమవారం దగ్ధమైంది. కోళ్ల ఫారం ఎదుట ఉన్న 10కేవీ సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ సాంకేతిక సమస్యతో దాని నుంచి కోళ్ల ఫారంనకు సరఫరా అయి విద్యుదాఘాతంతో కోళ్ల ఫారం దగ్ధమై రూ. 5లక్షల మేర నష్టం వాటిల్లింది. విద్యుత్ సమస్య వల్లే తన కోళ్ల ఫారం కాలిపోయిందని ఆశాఖ నుంచి తనకు నష్టపరిహారం చెల్లించాలని బాధితుడు రాంమ్మల్లు విజ్ఞప్తిచేశారు.



అతిథి అధ్యాపకుల ఆత్మీయ సమ్మేళనాన్ని

విజయవంతం చేయండి



ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 23 (జనంసాక్షి)
ఎస్ ఆర్ ఁ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాల ఖమ్మంలో నేడు అనగా (మంగళవారం) ఉమ్మడి ఖమ్మం జిల్లా, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిథి అధ్యాపకుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఉదయం నిర్వహించనున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకుల సంఘ బాధ్యులు బూరుగు అప్పారావు, డాక్టర్ కొమ్ము జాల్ అభిజిత్ దేవ్, డా. రాజిరెడ్డి తెలియజేశారు, ఈ ఆత్మీయ సమ్మేళనానికి తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు తెలంగాణ కాలేజి ఎడ్యుకేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలియజేశారు, ఈ ఆత్మీయ సమ్మేళనానికి కళాశాల విద్యా ప్రిన్సిపల్స్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్, అధ్యాపకుల సంఘం బాధ్యులు, తెలంగాణ అతిథి అధ్యాపకుల రాష్ట్ర బాధ్యులు జిల్లా బాధ్యులు హాజరవుతారని కావున ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లా, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమ నిర్వాహకులు డా. కొమ్మినేని వీరన్న, డా. ఎం రాజిరెడ్డి, పేరెల్లి శ్రీనివాసు, బబ్లు, వై శ్రీనివాసరావు, డాక్టర్ కొట్టే శ్రీనివాసరావు, వేణు కృష్ణ, ఇనీ రవితేజ తదితరులు అతిథధ్యాపకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.

న్యాయం చేయాలంటూ వివాహిత మహిళా సంఘం ఆధ్వర్యంలో

మోహన్ హాస్పిటల్ ఎదుట ధర్నా

డాక్టర్ కె. మోహన్ మోసం చేసి విడాకులపై సంతకం పెట్టి ఇచ్చాడని బాధితురాలు కుసుమ శ్రీ ఆరోపణ

కల్లూరు నవంబర్ 23(జనంసాక్షి)
కల్లూరు పట్టణ మెయిన్ సెంటర్లో గల డాక్టర్ మోహన్ ఆసుపత్రి నిర్వహిస్తున్న నిర్వాకులు డాక్టర్ కె.మోహన్ భార్యకు తెలియకుండానే విడాకులు తీసుకొని మరో పెళ్లి చేసుకున్నారంటూ తనకు, తన కుమార్తె కు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ఆస్పత్రి ఎదుట బాధితురాలు కుసుమ శ్రీ సిపిఐ అనుబంధ మహిళా సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. వైరాలో జాగృతి ఆస్పత్రి నిర్వహిస్తూ, కల్లూరు లో కూడా మోహన ఆస్పత్రి నిర్వహిస్తున్న డాక్టర్ కె మోహన్ వైరా మండలం తూటికుంట్ల గ్రామానికి చెందిన మోహన్ వైరాకు చెందిన కుసుమ శ్రీ తో గతంలో వివాహమైంది. వీరిద్దరికి రిషిక అనే ఐదు సంవత్సరాల అమ్మాయి ఉంది. అమ్మాయి పుట్టుకతోనే మానసిక వైకల్యం ఉండటంతో మాయమాటలు చెప్పి ఆస్తికి సంబంధించి ప్లాటు నీ పేరు మీద రాస్తానని చెప్పి సంత కాలు చేయించుకొని దాన్ని విడాకుల కోసం అప్లై చేశాడని, విడాకులు వచ్చిన సంగతి కూడా నాకు తెలియదు అంటూ బాధితురాలు తెలిపింది. నాకు నా కూతురికి న్యాయం చేయాలంటూ ఆస్పత్రి ఎదుట ధర్నాకు దిగారు. ప్రస్తుత ఆసుపత్రిలో వైద్యుడు మోహన్ అందుబాటు లో లేదు దీంతో తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడే ధర్నా చేస్తామన్నారు . ఆమెకు మద్దతుగా సిపిఐ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏపూరి లలితాదేవి, ఉపాధ్యక్షురాలు తాటి నిర్మల ధర్నాకు మద్దతు తెలిపి బాధితురాలికి న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. దీంతో ఎస్సై నాగరాజు విషయం తెలుసుకొని సంఘటన స్థలాన్నికి చేరుకొని బాధితురాలతో మాట్లాడారు. తమకు ఫిర్యాదు చేయండి చర్యలు తీసుకుంటా మని చెప్పారు. అయినా వారు స్పందించకపోవడంతో ఈ విషయాన్ని ఏసిపి దృష్టికి తీసుకుపోవడంతో బాధితురాలతో ఫోన్లో మాట్లాడి మీరు సత్తుపల్లి రండి మీకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వటంతో ధర్నా ముగించి సత్తుపల్లి వెళ్లారు..



జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు సంపూర్ణ మద్దతు

పువ్వాడ అజయ్ కుమార్ చొరవతోనే 23 ఎకరాల కేటాయింపు జీవో

సంతకాల సేకరణలో బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు

ఖమ్మం, (జనంసాక్షి) :
ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తూ సమాజాన్ని చైతన్యపరిచే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు బీఆర్ఎస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు ప్రకటించారు. ఇళ్ల స్థలాల సాధన కోసం జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని అమరవీరుల స్థూపం వద్ద చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని జర్నలిస్టులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా దేవభక్తుని కిషోర్ బాబు మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేసిన కృషిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఎంతో చొరవ తీసుకుని, జర్నలిస్టుల చిరకాల వాంఛ



అయిన సొంతింటి కలను నెరవేర్చేందుకు కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేయించడమే కాకుండా, క్యాబినెట్ ఆమోదం పొంది 23 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ అధికారిక జీవోను తీసుకువచ్చిన ఘనత పువ్వాడ అజయ్ కుమార్‌కే దక్కుతుందని కిషోర్ బాబు వివరించారు. ఎటువంటి జాప్యం లేకుండా జర్నలిస్టుల అభ్యున్నతి కోసం ఆయన చిత్తశుద్ధితో పనిచేశారని పేర్కొన్నారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో విఫలమైందని కిషోర్ బాబు విమర్శించారు. గతంలో పువ్వాడ అజయ్ కుమార్ తీసుకువచ్చిన జీవో ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన ఆరోపించారు. నాడు, నేడు, ఎల్లప్పుడూ జర్నలిస్టుల పక్షాన నిలబడి, వారి సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే నాయకుడు పువ్వాడ అజయ్ కుమార్ అని కిషోర్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు, విలేకరులు, బీఆర్ఎస్ నాయకులు వాంకుడోత్ సురేష్, యువజన విభాగం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి

○పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ కార్డులను వెంటనే జారీ చేయాలి

○జిల్లా కలెక్టర్‌కు టీజేపీ ఖమ్మం జిల్లా కమిటీ వినతి

ఖమ్మం, (జనంసాక్షి) :
ఖమ్మంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ కార్డులను వెంటనే మంజూరు చేసి అందజేయాలని కోరుతూ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీసులో సోమవారం డిఆర్ఓ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జీ నాగ స్వామి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులు ఎన్నో ఆర్థిక సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఏళ్ల తరబడి జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న అర్హులైన జర్నలిస్టులకు సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఖమ్మం లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూమిని అర్హులైన జర్నలిస్టులకు ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే పంపిణీ చేయాలని కోరారు. అదేవిధంగా అర్హత కలిగిన జర్నలిస్టులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ కార్డులను తక్షణమే జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం జిల్లా యంత్రాంగం సానుకూలంగా స్పందించి ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని టీజేఏ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం మణికుమార్ జిల్లా కార్యదర్శి మత్తి రామకృష్ణ టీజేఏ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ ఖాసీం జిల్లా ట్రెజరర్ బోడపట్ల సతీష్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి రషీద్ కార్యదర్శి ఎం చిన్ని జిల్లా నాయకులు నల్లమోతు శ్రీనివాసరావు గంజికుంట్ల వెంకన్న వాసం రాజేంద్రప్రసాద్ కొత్త వెంకన్న పామర్తి నాగేశ్వరరావు వి. మోహన్ రావు మల్లెబోయిన లక్షయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి చొరవతో
రైతుల చిరకాల స్వప్నం సాకారం

గోళ్లపాడుకు ప్రత్యేకంగా సహకార సంఘం..

నూతన పీఏసీఎస్ ఏర్పాటుకు ప్రభుత్వం జీవో జారీ.. గ్రామంలో హర్షాతిరేకాలు..

ఖమ్మం రూరల్, నవంబర్ 23 (జనంసాక్షి):
గోళ్లపాడు రైతుల చిరకాల డిమాండ్ ఎట్టకేలకు నెరవేరింది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడులో నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఇప్పటి వరకు ఇతర ప్రాంతాల్లోని సొసైటీలపై ఆధారపడుతున్న రైతులకు ఇకపై స్వగ్రామంలోనే సహకార సేవలు అందుబాటులోకి రానుండటంతో గ్రామంలో హర్షం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం ఆధ్వర్యం లో సోమవారం గోళ్లపాడు గ్రామస్తులు ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి, మిఠాయిలు పంపిణీ చేశారు. గ్రామ రైతుల అవసరాన్ని గుర్తించి నూతన సొసైటీ ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గతంలో గోళ్లపాడు రైతులు ఏదులాపురం పరిధిలోని సొసైటీ ద్వారా సేవలు పొందేవారు. దీంతో



రైతులు సహకార సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం గోళ్లపాడులోనే ప్రత్యేక సొసైటీ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలపడంతో రైతులకు రుణాలు, ఇతర సహకార సేవలు మరింత చేరువ కానున్నాయి. స్థానికంగా సొసైటీ అందుబాటులోకి రావడం వ్యవసాయ రంగానికి, రైతుల ఆర్థిక అవసరాలకు ఎంతో మేలు చేయనుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ నూతన పీఏసీఎస్‌కు కమిటీ ఏర్పాటు ప్రక్రియ చేపడతామని, రైతుల సంక్షేమం, అభ్యున్నతికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మద్ది వీరారెడ్డి, ఎల్లారెడ్డి, చంద్రారెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రుద్ర ఉపేందర్, నాయకులు తేజావత్ పంతులు నాయక్, షాబాద్ మాధవరెడ్డి, తొండల రవి, సింగిరెడ్డి బోసురెడ్డి, కృష్ణమూర్తి, కొప్పుల వెంకటేశ్వర్లు, తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు, గడ్డమీద ఉపేందర్, బొందల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాత విచారణ జరపాలి

ప్రజా దివాస్ లో బాధితుల నుండి
20 పిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం టౌన్ నవంబర్ (23) జనంసాక్షి
ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించతున్న ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పలువురి 20మంది బాధితుల నుండి పిర్యాదులు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు ఈ సందర్భంగా భువివాదాలు. కుటుంబ. వ్యక్తిగత సమస్యలు తోపాటు ఆర్థిక లావాదేవీలు.బార్య భర్తల సమస్యల తో వచ్చిన బాధితులు తమ పిర్యాదులు పోలీస్ కమిషనర్ కు అందజేశారు ప్రతి పిర్యాదు ను క్షుణ్ణంగా పరిశీలించి న ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య ల పరిష్కారం కోసం చట్ట పరిధిలో తగిన పరిష్కారం చూపాలని పోలీస్ అధికారులకు. సూచించారు ప్రతి పిర్యాదు నునిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితుల కు. న్యాయం జరిగేలచుడ లని ఆదేశించారు కుటుంబ సమస్యలు ఆర్థిక వివాదాలు. బూ తగాదాల విషయంలో పిర్యాదు ల స్వభావాన్ని బట్టి చట్ట ప్రకారం స్పందించిలనిప్రజలసమస్య ల పరిష్కారం లో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు, ప్రజలకు పోలీస్ శాఖ పై నమ్మకం కలిగేలా అధికారులు పనిచేయాలనిపిర్యాదు ల పరిష్కారం లో పారదర్శక త తో పాటు బాధితుల కు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు.



ఉపాధి హామీ పనులు వెంటనే కల్పించాలి

- నెట్‌వర్క్ సమస్యతో సంబంధం లేకుండా ఆఫ్‌లైన్ విధానంలో పనులు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్ మండల యువ నాయకుడు కేతవత్ రమేష్ నాయక్ వినతి
- అధికారుల తక్షణ స్పందన



చందంపేట నవంబర్ 23 (జనంసాక్షి)

చందంపేట మండలం యల్మల మంద గ్రామపంచాయతీ లో ఉపాధి హామీ కూలీలకు వెంటనే పనులు కల్పించాలని, యల్మలమంద గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న నెట్‌వర్క్ సమస్యను అధిగమించేందుకు ఆఫ్‌లైన్ విధానంలో ఉపాధి పనులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకుడు కేతవత్ రమేష్ నాయక్ జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు. యల్మలమంద గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ తండాలకు చెందిన గ్రామీణ కూలీలు ఉపాధి హామీ పనులు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. సకాలంలో వర్షాలు కురవకపోవడం తో రైతులు రెండో పంట సాగు చేసుకునే పరిస్థితి లేకుండా పోయిందని, వ్యవసాయ పనులు లేక గ్రామీణ కూలీలకు ఉపాధి దొరకడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అనేక కుటుంబాలు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీ పరిధిలో సరైన మొబైల్ నెట్‌వర్క్ సిగ్నల్ అందుబాటులో లేక పోవడంతో ఉపాధి హామీ పనులు. నిర్వహించ లేక పోతున్నామని మండల స్థాయి అధికారులు పేర్కొం టున్నారని తెలిపారు. కేవలం నెట్‌వర్క్ సమస్య కారణంగా కూలీలకు ప్రభుత్వ ఉపాధి అవకాశాలు దూరం కావడం సమంజసం కాదన్నారు. సాంకేతిక సమస్యలను పరిష్కరించే వరకు ప్రత్యామ్నాయంగా ఆఫ్‌లైన్ విధానాన్ని అమలు చేసి కూలీలకు పనులు కల్పించాలని కోరారు.గ్రామీణ పేద కుటుంబాల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకొని యల్మల మంద గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని తండాల్లో తక్షణమే ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని, అవసరమైన సాంకేతిక, పరిపాలనా చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే అధికారులు సానుకూలంగా స్పందించారు. సంబంధిత మండల స్థాయి అభివృద్ధి అధికారితో చరవాణి ద్వారా మాట్లాడి, యల్మల్లమంద గ్రామపంచాయతీ పరిధిలోని తండాల్లో వెంటనే ఉపాధి హామీ పనులు కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు.గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, నెట్‌వర్క్ సమస్యను సాకుగా చూపకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పనులు ప్రారంభించాలని బీఆర్ఎస్ మండల యువ నాయకుడు కోరారు. అధికారుల స్పందనతో గ్రామీణ కూలీలకు త్వరలో ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



జెండా దిమ్మె ఏర్పాటును అడ్డుకోవడంపై
తురక కాశ సంఘం పోరుబాట

- చౌటుప్పల్-నారాయణపూర్ రోడ్డుపై రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ మెరుపు ధర్నా..
- రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని పోలీసుల హామీ - ధర్నా విరమణ..

సంస్థాన్ నారాయణపురం.నవంబర్ 23. (జనంసాక్షి):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలం, గుడిమల్కాపూర్ గ్రామంలో తురక కాశ సంక్షేమ సంఘం జెండా దిమ్మె ఏర్పాటు విషయంలో స్థానికంగా కొందరు ప్రజాప్రతినిధులు అడ్డంకులు సృష్టించడంపై తురక కాశ సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సంఘం జెండాను ఏర్పాటు చేసుకునే హక్కును అడ్డుకోవడాన్ని నిరసిస్తూ ×తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ గారి ఆధ్వర్యంలో చౌటుప్పల్–నారాయణపూర్ ప్రధాన రహదారిపై మెరుపు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ మాట్లాడుతూ, తురక కాశ సమాజం ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే సంఘం జెండా దిమ్మె ఏర్పాటును అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని, సమాజ ఐక్యతను దెబ్బతీసే చర్యలను సహించేది లేదని స్పష్టం చేశారు. హక్కుల సాధన కోసం తురక కాశ సమాజం ఐక్యంగా ఉద్యమిస్తుందని హెచ్చరించారు.ధర్నా విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై, సీఐలు సంఘటనా స్థలానికి చేరుకుని నాయకులతో చర్చలు జరిపారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించి, జెండా దిమ్మెను తామే స్వయంగా ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు.పోలీసు అధికారుల హామీని స్వాగతించిన రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ గారు ధర్నాను విరమించారు.ఈ కార్యక్రమం ద్వారా తురక కాశ సమాజం ఐక్యతను, ఆత్మగౌరవాన్ని, హక్కుల సాధన పట్ల ఉన్న పట్టుదలను మరోసారి చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్.కె. లతీఫ్, ఇస్మాయిల్, సాహెబ్, హుస్సేన్, రఫీ, నజీర్, మోయినుద్దీన్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు యూసుఫ్ తదితర నాయకులతో పాటు భారీ సంఖ్యలో తురక కాశ సంఘం నాయకులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నివారణ,
బాలల భద్రత అందరి బాధ్యత

చలకుర్తి గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో సర్పంచ్ అంజిరెడ్డి

పెద్దవూర నవంబర్ 23 (జనంసాక్షి)

బాలల హక్కుల పరిరక్షణ, బాల్యవివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని చలకుర్తి గ్రామ సర్పంచ్ అంజిరెడ్డి పిలుపునిచ్చారు. గ్రామంలో నిర్వహించిన బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తమ గ్రామంలో ప్రస్తుతం బాల్యవివాహాలు గానీ, బడిబయట పిల్లలు గానీ లేరని స్పష్టం చేశారు. ఆడపిల్లకు 18, అబ్బాయికి 21 ఏళ్ల నిండిన తర్వాతే వివాహం చేయాలని, చిన్న వయసులో పెళ్లిళ్ల వల్ల పిల్లలు శారీరక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటారని వివరించారు.ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి రాధ, ప్రధానోపాధ్యాయులు, ఏఎన్ఎం మాట్లాడుతూ.. ఆడపిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి, వారికి మంచి చెడులపై అవగాహన కల్పించాలన్నారు. ఆర్థిక, సామాజిక కారణాలతో చదువుకు దూరమయ్యే పిల్లలు, బాల్యవివాహాలు జరిగే అవకాశం ఉన్న కుటుంబాలపై నిఘా ఉంచి, ప్రతి ఒక్కరూ చదువుకునేలా సహకరించాలని కోరారు. గ్రామస్థాయిలో పరిష్కారం కాని బాలల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చేపూరి లక్ష్మమ్మ, ఝాన్సీ, ఆశా కార్యకర్త, మహిళా సంఘం సభ్యులు, వార్డు సభ్యులు చంద్రకళ, పద్మ, మంగమ్మ, గ్రామ పోలీస్ గ్రామస్థులు పాల్గొన్నారు.





గుడిపల్లిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు

సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు

పి.ఏ.పల్లి,నవంబర్ 23(జనంసాక్షి):

గుడిపల్లి మండల కేంద్రంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుడిపల్లి గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మాజీ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. రవీంద్ర కుమార్ ఆయురారోగ్యాలతో,నిండు నూరేళ్లు ప్రజలకు సేవలందిం చాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నరసింహ,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి,మాజీ సర్పంచ్ మోపురి ఆంజనేయులు, గణపురం మాజీ సర్పంచ్ తోటకూరి పరమేష్,గ్రామ ఉపసర్పంచ్ అర్వపల్లి శ్రీనయ్య,వార్డు సభ్యులు ఎర్ర మహేశ్వరి, రామలింగం, కత్తుల రమేష్,బోడ నాగరాజు,ఎర్ర వంశీకృష్ణ,గణపురం రాధిక, యాదగిరి, వట్టెపు శ్రీను, వడ్లపల్లి శ్రావణ్య,శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉపసర్పంచులు బోడ లక్ష్మమ్మ,కొమిరి రాంబాబు, మలికిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,జానపాటి వెంకటయ్య, గణపురం సైదులు,గణపురం యాదయ్య, పోలే వెంకట్ యాదవ్,బోర్రయ్య,జగదీశ్వర్ రెడ్డి,వట్టెపు శివ, యాదగిరి, ఎర్ర సైదులు,ముత్తయ్య, యాదయ్య,విష్ణుమూర్తి తదితర బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈనెల 26న ధర్వేశిపురం ఎల్లమ్మ ఆలయం వద్ద టెండర్ కం వేలం పాటలు



కనగల్లు, నవంబర్ 23 (జనంసాక్షి)

2027–2028 సంవత్సర కాలం పాటు ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద దుకాణములను అమ్ముకొనుటకుగాను ఈ నెల 26న టెండర్ కం బహిరంగ వేలం పాటలను నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్ రెడ్డి, ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు. టెండర్ కం బహిరంగ వేలం పాటలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి కొబ్బరికాయలు అమ్ముకొనుటకు హక్కు గాను డిపాజిట్ 10 లక్షలు ఫీల్డ్ టెండర్ ధర 2 వేలు, లడ్డు పులిహోర అమ్ముకొని హక్కు (1.2.27 నుండి 31.1.28 వరకు) డిపాజిట్ 2 లక్షలు ఫీల్డ్ టెండర్ ధర 1 వేయి, పూలు పండ్లు అమ్ముకునే హక్కు డిపాజిట్ ధర 3 లక్షలు సీల్డ్ టెండర్ ధర 1 వేయి, గాజులు అమ్ముకొని హక్కు డిపాజిట్ 1 లక్ష ఫీల్డ్ టెండర్ ధర1 వేయి, దేవస్థానం యొక్క ఫంక్షన్ హాల్ నిర్వహించుకు నేహక్కు డిపాజిట్ 50 వేలు సీల్డ్ టెండర్ ధర 5 వందలు, దేవస్థానం వద్ద ఫోటోలు తీయుట 20 వేలు ఫీల్డ్ ధర 5 వందలు గా దేవదాయ, ధర్మదాయ శాఖ నిబంధనల మేరకు దేవాలయ పాలకమండలి నిర్వహించడం జరిగింది. టెండర్ కం బహిరంగ వేలం పాట లో పాల్గొ నే టెండర్ దారులకు దేవదాయ ధర్మదాయ శాఖ కార్యాలయం సూచించిన షరతులు వర్తిస్తాయని షరతులను అనుసరించే దుకాణములను కేటాయించడం జరుగుతుందని వారు తెలియజేశారు.


నకిలీ పత్రాలతో ఖాళి స్థలం కబ్జాకు యత్నం!

- జేసీబీతో ఇంటిపైకి వచ్చి దౌర్జన్యం చేశారంటూ 75 ఏళ్ల వృద్ధుడి ఆరోపణ
- మాజీ ఎంపీపీ లపంగి వజ్రమ్మ, సాగర్‌పై ఆరోపణలు.. తమకు న్యాయం చేయాలని ఎస్పీ, డీపీఓకు ఫిర్యాదు









మర్రిగూడ, నవంబర్ 22 (జనంసాక్షి):
నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం శివన్నగూడెం గ్రామంలో ఖాళీ స్థలం వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. నకిలీ పత్రాలతో తమ కుటుంబానికి చెందిన ఖాళీ స్థలాన్ని కబ్జా చేసేందుకు మాజీ ఎంపీపీ లపంగి వజ్రమ్మ, సాగర్ ప్రయత్నించారని, జేసీబీతో తమ ఇంటిపైకి వచ్చి దౌర్జన్యానికి పాల్పడ్డారని అదే గ్రామానికి చెందిన 75 ఏళ్ల వృద్ధుడు వడ్డే జంగయ్య ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ, జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు.

వృద్ధుడు జంగయ్య తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 80 సంవత్సరాలుగా ఖాళీ స్థలంగా ఉన్న భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అసలు ఇంటి నిర్మాణమే లేని ఖాళీ స్థలానికి ఇంటి నంబర్ ఎలా వచ్చిందని, ఒకే ఇంటి నంబరుతో రెండు వేర్వేరు స్థలాలకు సంబంధించిన పత్రాలు ఎలా సృష్టించారని ప్రశ్నించారు. గ్రామకంఠం భూమికి రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందనే అంశంపై కూడా అనుమానాలు వ్యక్తం చేశారు.

ఈ క్రమంలో మాజీ ఎంపీపీ లపంగి వజ్రమ్మ, సాగర్ జేసీబీతో తమ ఇంటి వద్దకు వచ్చి స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారని, తమపై దౌర్జన్యానికి పాల్పడ్డారని జంగయ్య ఆరోపించారు. అక్కడ జరిగిన ఘర్షణలో సాగర్ తనంతట తానే కిందపడటంతో తలకు గాయమైందని తెలిపారు. అయితే 75 ఏళ్ల వృద్ధుడిననే కనికరం లేకుండా తనపై దాడికి పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

తమ ప్రమేయం లేకున్నా కుటుంబ సభ్యులపై కేసులా?

ఘటన అనంతరం పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించి, వాస్తవాలను పూర్తిస్థాయిలో విచారించకుండా కేసు నమోదు చేశారని జంగయ్య ఆరోపించారు. ఘటనతో సంబంధం లేని తమ కుటుంబ సభ్యులపైనా కేసులు నమోదు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. భూమికి సంబంధించిన అసలు పత్రాలు, ఇంటి నంబర్ కేటాయింపు వివరాలు, గ్రామకంఠం రికార్డులను పరిశీలించకుండా తమ కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు.

ఎస్పీ, డీపీఓ జోక్యం చేసుకోవాలి

తన వయస్సును కూడా పరిగణనలోకి తీసుకోకుండా జరిగిన దౌర్జన్యంపై సమగ్ర విచారణ జరిపించాలని, నకిలీ పత్రాల వ్యవహారంపై నిజానిజాలు నిగ్గుతేల్చాలని వడ్డే జంగయ్య కోరారు. పోలీసుల ఏకపక్ష వైఖరిపై విచారణ జరిపి, ఘటనతో సంబంధం లేని కుటుంబ సభ్యులపై నమోదైన కేసుల విషయంలో న్యాయం చేయాలని ఎస్పీ, డీపీఓకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

80 ఏళ్లుగా ఖాళీగా ఉన్న స్థలానికి ఇంటి నంబర్ ఎలా వచ్చింది? ఒకే ఇంటి నంబరుతో రెండు స్థలాలకు పత్రాలు ఎలా సృష్టించారు? గ్రామకంఠం భూమి రిజిస్ట్రేషన్ వెనుక ఉన్న వాస్తవాలేమిటి? అనే ప్రశ్నలకు సంబంధిత శాఖల అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపితేనే ఈ భూ వివాదంలో వాస్తవాలు వెలుగులోకి రానున్నాయి.

పి.ఏ.పల్లిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు

పి.ఏ.పల్లి,నవంబర్ 23(జనంసాక్షి):
దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలను పి.ఏ.పల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాణసంచా కాల్చి,మిఠాయిలు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. నిరుపేదలకు అండగా నిలుస్తూ,ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే నాయకుడిగా ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు.ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు బొడ్డుపల్లి మహేందర్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు మాద సుధాకర్ గౌడ్,సర్పంచులు ఆడెపు నాగేష్,కిషన్ నాయక్,హన్మ నాయక్,రాయనబోయిన శీను,యువ నాయకులు సభావత్ లోకేష్ నాయక్, దామోదర్,రమణపల్లి వెంకటయ్య, గోర్ల వెంకటయ్య, దారం పరమేష్,డీలర్ శ్రీను, బొల్లిగొర్ల కొండలు, మురళి, కృష్ణ,కర్నాటి రవి,ఇరగదిండ్ల గోవర్ధన్, రామస్వామి, వస్కుల శ్రీను,మూనావత్ కోటేష్,చల్ల అన్వేష్, మద్దిమడుగు నరేష్,పంది మణిపాల్,నారాయణదాస్ సాయి,రాము తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

శాలిగౌరారం, నవంబర్ 23,(జనంసాక్షి):
నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజక వర్గం శాలిగౌరారం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింత. ధనంజయ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు ప్రజలకు ఈ పథకంపై అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం వివరాలను తెలియజేసి, వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని కోరారు.

ఎల్‌నినో ఎఫెక్ట్.. ఆరుతడి పంటలే మేలు!

నీటి పొదుపే లక్ష్యం : డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్



శాలిగౌరారం, నవంబర్ 23 (జనంసాక్షి):
ఎల్‌నినో ప్రభావంతో యాసంగి సీజన్‌లో వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులు పంటల ఎంపికలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పవన్ సాయి హాస్పిటల్ అధినేత, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు,డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ నకిరేకల్, శాలిగౌరారం ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని అధిక నీటి అవసరమయ్యే వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల శనగ, పెసర, మినుము, కుసుమ, వేరుశనగ తదితర ఆరుతడి పంటలతో పాటు కూరగాయలు, నూనెగింజల పంటలకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలిపారు.వరి కోతల అనంతరం పొలాల్లో మిగిలిన కొయ్యలను కాల్చవద్దని రైతులకు సూచించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశించడంతో పాటు భూసారం తగ్గి పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని వివరించారు. వరి కొయ్యలను యంత్రాల సహాయంతో నేలలో కలియదున్నడం లేదా కంపోస్టు తయారీకి వినియోగించడం ద్వారా భూమిలో సేంద్రియ పదార్థాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను బట్టి పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ తక్కువ పెట్టుబడితో లాభదాయకమైన పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ కోరారు..

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఆన్ లైన్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఎం పి ఓ

పెనుబల్లి నవంబర్ 23 (జనంసాక్షి)
పెనుబల్లి మండలం పెనుబల్లిగ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఆన్ లైన్ కార్యక్రమాన్ని సోమవారం పెనుబల్లి మండలం ప్రత్యేక అధికారి వినోద్ కుమార్ పరిశీలించారు, కార్యక్రమంలో సర్పంచ్ భాణోత్ పాపా, ఎంపీడీవో వీరస్వామి, కార్యదర్శి వై. శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



గుండెపూడిలో గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన

మహిళా సాధికారతకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట: కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరి సుమంత్

ఖమ్మం, (జనంసాక్షి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణ పనులు వేగవంతమయ్యాయి. ఇందులో భాగంగా వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు గుండెపూడి గ్రామంలో నూతన గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి సోమవారం ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరి సుమంత్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తోందని కొనియాడారు. మహిళా సంఘాలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసేందుకే గ్రామ పంచాయతీల్లో గ్రామ సమాఖ్య భవనాలను యుద్ధప్రాతిపదికన నిర్మిస్తున్నారని తెలిపారు. అనంతరం, కీర్తిశేషులు కాళ్లూరి



ఉమామహేశ్వరరావు జ్ఞాపకార్థం ఈ భవన నిర్మాణానికి ఉదారంగా స్థలాన్ని విరాళంగా ఇచ్చిన కాళ్లూరి కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజల తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కొమ్మినేని పాండురంగారావు, మాజీ సొసైటీ అధ్యక్షులు కొమ్మినేని కృష్ణమూర్తి, కాళ్లూరి ప్రవీణ్, భూక్యా నర్సింహారావు, ఉప సర్పంచ్ బాధవత్ నరేష్, చిలుకూరి శ్రీను, వేల్పుల గోపాలకృష్ణ, పంచాయతీ సెక్రటరీ గుండపు రవి, రామిశెట్టి రాంబాబు, గాదె సీతారామయ్య, మద్దిబోయిన వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ భద్రం, భూక్యా సీతారాములు, బోడ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అనాథ మృతదేహాలకు అన్నం ఫౌండేషన్ అంత్యక్రియలు



ఖమ్మం, నవంబర్ 23, (జనంసాక్షి):

ఖమ్మం ప్రభుత్వ ప్రధాన వైద్యశాల శవాగారంలో గత నాలుగు రోజులుగా భద్రపరిచి ఉన్న గుర్తుతెలియని ఇద్దరు పురుషుల అనాథ మృతదేహాలకు అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు.వివరాల్లోకి వెళితే.. ఇటీవల ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గుర్తుతెలియని వృద్ధుడు అచేతన స్థితిలో పడి ఉండగా, స్థానికుల సమాచారంతో 108 అంబులెన్స్ ద్వారా ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతను మృతి చెందాడు. అలాగే, మరో గుర్తుతెలియని వ్యక్తి సైతం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మరణించాడు. మృతుల వద్ద వారి వివరాలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించలేదు. నాలుగు రోజులుగా శవాగారంలో ఉన్న ఈ మృతదేహాలకు దహన సంస్కారాలు నిర్వహించాల్సిందిగా ఖమ్మం వన్ టౌన్ మరియు టూ టౌన్ పోలీసులు అన్నం ఫౌండేషన్‌కు లిఖితపూర్వకంగా సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఫౌండేషన్ ప్రతినిధులు, పోలీసులు మరియు వైద్యశాల సిబ్బంది సమక్షంలో రెండు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాలను నూతన తెల్ల వస్త్రంలో చుట్టి, పూలమాలలతో నివాళులర్పించి, బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి శాస్త్రోక్తంగా దహన సంస్కారాలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ శ్రీనివాస్, ఇతర పోలీస్ సిబ్బంది, అన్నం ఫౌండేషన్ చైర్మన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అన్నం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీ నామ

ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 23 (జనంసాక్షి)

బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు ఖమ్మం నగరంలో పలు కుటుంబాలను పరామర్శించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు, 24వ డివిజన్ బీఆర్ఎస్ నాయకురాలు మేరీ జయషీలా ఇటీవల మృతి చెందగా, ఖమ్మం బోనకల్ రోడ్డులోని ఆమె స్వగృహానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె భర్త శేఖర్ బాబు, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం లోటస్ హిల్స్ లో బీఆర్ఎస్ నాయకుడు తన్నీరు రవి మాతృమూర్తి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆమెను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, మాజీ కార్పొరేటర్ క్లెమెట్, బెల్లం వేణుగోపాల్, కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాదరావు, మంకెన రమేష్, తాజుద్దీన్, వాకదాని కోటేశ్వరరావు, యూటీఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, రిటైర్డ్ ఉపాధ్యాయులు చింతమనేని వెంకటేశ్వరరావు, జ్యోతిబసు, తన్నీరు హరికృష్ణ, ఆళ్ల వెంకయ్య, పారా ఉదయ్, గోలి రామారావు, షారుఖ్, జహీర్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.



గోడ పత్రికను ఆవిష్కరించిన లెనిన్ శ్రీనివాస్

ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 23 (జనంసాక్షి): దేశంలో భిన్న సంస్కృతులు ఆచారవ్యవహారాలు ఉండి భిన్నత్వంలో ఏకత్వాన్ని సాగిస్తుందని తెలంగాణ రాష్ట్ర వికాస వేదిక సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ అన్నారు . ఆంధ్రప్రదేశ్ లో 2026 డిసెంబర్ 12,13 తేదీలలో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను నవ మల్లెతీగ సాహిత్య సంస్థ, ప్రభుత్వ యంత్రాంగం సంయుక్తంగా నిర్వహించనున్న కార్యక్రమ గోడ పత్రికను తెలంగాణ రాష్ట్ర సమన్వయ కర్త ప్రజాకవి లెనిన్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మల్లెతీగ సాహిత్య సంస్థ అధ్యక్షుడు కలిమి శ్రీ , హుస్సేన్ ఖాన్ , డా గంటా విజయ్ కుమార్ లతో కలిసి కార్యక్రమం నిర్వహించారు . ఈ సభలలో సాహితీ ప్రముఖులు , అధికార యంత్రాంగం పాల్గొంటారని , పుస్తక ఆవిష్కరణలు, కవిసమ్మేళ్లానాలు , సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని కలిమి శ్రీ తెలియజేశారు.



ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్‌లో రేజోనేన్స్ విద్యార్థుల జయకేతనం

3 బంగారు, 4 వెండి, 4 కాంస్య పతకాలతో అదరగొట్టిన విద్యార్థులు

విజేతలను అభినందించిన కరస్పాండెంట్ నాగేంద్ర కుమార్, డైరెక్టర్ నీలిమ



ఖమ్మం, (జనంసాక్షి):

స్థానిక శ్రీనివాస నగర్‌లోని రేజోనేన్స్ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీల్లో తమ సత్తా చాటారు. ఈ నెల 22న ఖమ్మం ఉర్దూ షాదీ ఖానాలో నిర్వహించిన 'ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్ – 2026' పోటీలలో రేజోనేన్స్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఏకంగా 11 పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ పోటీలలో మినల్, సాయిచరణ్, మణికంఠ బంగారు పతకాలు (గోల్డ్ మెడల్స్) సాధించగా.. శ్రీజన్ రెడ్డి, విశ్వ, శ్రీకాంత్, సాత్విక్ వెండి పతకాలను (సిల్వర్ మెడల్స్) కైవసం చేసుకున్నారు. అలాగే జీవన్, వేద, అభిలాష్, గగన శ్రీ కాంస్య పతకాలను (బ్రాంజ్ మెడల్స్) గెలుచుకుని పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తెచ్చారు. జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ శ్రీమతి నీలిమ ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ రాణించడం ఎంతో గర్వకారణమన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లోని అంతర్గత ప్రతిభను గుర్తించి, ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.



దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ ను శాలువా బొకేతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

జనంసాక్షి, కొండమల్లేపల్లి

మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన సదస్సు

నషా ముక్త్ భారత్ అభియాన్‌తో మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

దేవరకొండ, నవంబర్ 23 (జనంసాక్షి):
మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్య, మానసిక, కుటుంబ, సామాజిక సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సోమవారం దేవరకొండ ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ, వయోవృద్ధులు, దివ్యాంగులు మరియు ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డానియల్ మాట్లాడుతూ మత్తు పదార్థాల దుష్ప్ర భావాలపై గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వ్యసనాలకు గురైన వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్, అవసరమైన సహాయ సేవలు అందించాలని వివరించారు. సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ శాఖల సమన్వయం, కుటుంబాల భాగస్వామ్యం, సామాజిక బాధ్యతతోనే వ్యసనాల నివారణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా మండల పరిధి లోని ముదిగొండ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల,బాలికల వసతి గృహంలో సూపర్వైజర్ డి. చిట్టెమ్మ బాలికలకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, వాటి నివారణ మార్గాలు, హెల్ప్‌లైన్ నంబర్లు 14446, 1908 గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, సూపర్వైజర్లు రాధ, విజయలక్ష్మి, ఏపీఎం విజయలక్ష్మి, ఆశ్రిత డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శోభారాణి, కమ్యూనిటీ సోషల్ వర్కర్ లక్ష్మి, చినరాయుడు, ఆశా వర్కర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.









2వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

కౌన్సిలర్ నకి రే కంటి అన్నపూర్ణ సైదులు

హాలియా నవంబర్ 23 జనంసాక్షి
హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో దేవరకొండ రోడ్డు నుండి లాల్లు ఇంటి వరకు నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించినట్టు కౌన్సిలర్ నగరికంట సైదులు అన్నపూర్ణ తెలిపారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ . వార్డు ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ పనులను చేపట్టడం జరిగింది. నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి గారి నాయకత్వంలో, హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి గారి చొరవతో, 2వ వార్డు కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ?సైదులు గారి కృషితో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.ప్రజల అవసరాలను గుర్తించి, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా కార్యరూపంలోకి తీసుకువస్తూ హాలియా మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. ఈ రోడ్ల నిర్మాణం తో వార్డు ప్రజలకు సులభమైన, సురక్షిత మైన ప్రయాణ సౌకర్యం లభిస్తుందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కోమ్మనబోయిన చంద్రశేఖర్, నులక వెంకట్ రెడ్డి, గౌస్, శ్రీనివాస్ రెడ్డి, పిల్లి తిరుపతయ్య, చిట్టూ రెడ్డి, సాజిద్ తదితర వార్డు సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

సీఐ మన్మధ కుమార్

మహిళలు, బాలికల భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత : సీడబ్ల్యూసీ వాణి

సంస్థాన్ నారాయణపురం. నవంబర్ 23. (జనంసాక్షి) సంస్థాన్ నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నారాయణపురం మండల కమిటీ ఆధ్వర్యం లో, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జింకల సాయి అధ్యక్షతన గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాల ఆడపిల్లలపై జరుగుతున్న అత్యా చారాలు, లైంగిక దాడులపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చౌటుప్పల్ రూరల్ సీఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి లక్షణాలను అలవర్చు కోవాలని, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బా నిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచిం చారు. సీడబ్ల్యూసీ వాణి మాట్లాడుతూ.. మహిళలు, బాలికలు మరియు చిన్నారుల భద్రతకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. మహిళలు, బాలికలపై దాడులు, వేధింపులు జరిగినప్పు డు భయపడకుండా వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లా డుతూ విద్యా కేంద్రాలు విద్యార్థుల భవిష్య త్తుకు బంగారు బాటలు వేయాల్సిన కేంద్రా లని, అలాంటి విద్యా కేంద్రాల్లో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు తావులేకుండా చూడాలని అన్నారు. విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల్ల ఆరోగ్యమే తల్లిదండ్రులకు నిజమైన సంపద, భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని, తమ పరిసరాల్లో ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం లేదా విక్రయాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, పిలుపునిచ్చారు.విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెంపొందించి, మత్తు పదార్థాల రహిత విద్యా కేంద్రాలుగా కళాశాలలను తీర్చిదిద్దడంతో పాటు మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కల్పించడమే ఈ సెమినార్ ముఖ్య ఉద్దేశమన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు అరవింద్,వేణు, తదితర నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల రద్దు

ఈ నెల 25న నూతన గ్రామ కమిటీల ఎన్నిక

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి

నూతనకల్, నవంబర్ 23(జనంసాక్షి)



నూతనకల్ మండల పరిధిలోని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలతోపాటు మండల అనుబంధ సంఘాల కమిటీలను రద్దు చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి ప్రకటించారు.తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 25వ తేదీ బుధవారం నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీలను ఎన్నుకోవాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు.గ్రామ కమిటీల ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం మండల కమిటీతో పాటు అనుబంధ విభాగాల నూతన కమిటీలను ప్రకటించనున్నట్లు వారు వెల్లడించారు.ఈ సందర్భంగా కట్ట మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీల ఎన్నికలను పార్టీ నాయకులు సమన్వయంతో నిర్వహించాలని, నాయ కులందరూ సహకరించి ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగేలా కృషి చేయాలని వారు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరారు.



ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా

బరపాటి ప్రభాకర్ నియామకం

సూర్యాపేట(జనంసాక్షి):
ఎంఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపట్ల కృష్ణ అధ్యక్షతన జరిగిన ఆ సంఘ జిల్లా నూతన కమిటీ సమావేశంలో ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు చేబర్తి యాదగిరి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జిల్లాకు చెందిన బరపాటి ప్రభాకర్ ను నియమించారు.1994 నుండి వివిధ హోదాలలో సేవలు అందించిన ప్రభాకర్ సేవలను గుర్తించి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకత్వం సంయుక్తంగా ఈ నియామకం చేపట్టింది. ప్రభాకర్ 1994 నుండి సూర్యాపేట నియోజవర్గం నుండి ఎమ్మార్పీఎస్ కార్యకర్తగా అన్ని కార్యక్రమాలలో పాల్గొన్నారు.2017లో ఎంఈఎఫ్ సూర్యాపేట పట్టణ అధ్యక్షునిగా,2020లో జిల్లా ఉపాధ్యక్షులుగా,2025లో జిల్లా గౌరవ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత సంఘ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కూడా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఎంఈఎఫ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా నియమించిన జాతీయ, రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



ఇందిరమ్మ బీమా కుటుంబానికి ధీమా

జాజిరెడ్డిగూడెం (జనంసాక్షి):
ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రతి కుటుంబానికి ధీమాగా ఉంటుందని తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్ అన్నారు. అడివెంల గ్రామంలో సోమవారం ఇందిర బీమా పథకాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కలకోట్ల శైలేందర్, ఉపసర్పంచ్ వజ్జె రవి, పంచాయతి కార్యదర్శి అనిత,జూనియర్ అసిస్టెంట్ ప్రదీప్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాకు యాదయ్య గురువుగారే కావాలి..!

○బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడిని తిరిగి కొనసాగించాలని విద్యార్థుల వినతి

○గురువు బదిలీతో కలత చెందిన చిన్నారులు ప్రజావాణిలో వినతిపత్రం అందజేత



మాడుగులపల్లి నవంబర్ 23 (జనంసాక్షి):
గురువు అంటే కేవలం పాఠాలు చెప్పేవారే కాదు, విద్యార్థులకు భవిష్యత్తును చూపే మార్గదర్శి కూడా తమకు విద్యాబుద్ధులు నేర్పి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిన ఉపాధ్యాయుడు బదిలీపై వెళ్లడంతో మండలంలోని దాచారం గ్రామ చిన్నారులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు ఆయన్ను తిరిగి తమ పాఠశాలలోనే కొనసాగించాలని కోరుతూ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు దాచారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులు చదువుతున్నారు ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుడు యాదయ్య బదిలీపై వెళ్లడంతో విద్యార్థులు నిరాశ చెందారు ప్రస్తుతం ఆయన సీత్యా తండా పాఠశాలకు బదిలీ అయినట్లు తెలిసింది అయితే అక్కడ ఒక్క విద్యార్థి మాత్రమే ఉన్నారని, తమ పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నందున తమ గురువుగారిని తిరిగి ఇక్కడికే పంపాలని చిన్నారులు కోరుతున్నారు.
ఆయన వచ్చిన తర్వాతే ఆంగ్లంలో మాట్లాడటం నేర్చుకున్నాం యాదయ్య గురువుగారు తమ పాఠశాలకు వచ్చి మూడు నెలలే అవుతోందని, ఈ తక్కువ సమయంలోనే పాఠాలతో పాటు ఆంగ్లంలో మాట్లాడటం, పెద్దలతో మర్యాదగా మెదలడం, ఇతరులతో ఎలా వ్యవహరించాలి వంటి మంచి విషయాలు నేర్పించారని విద్యార్థులు తెలిపారు ఆయన బోధన వల్ల తమలో ధైర్యంగా మాట్లాడే నైపుణ్యాలు పెరిగాయని పేర్కొన్నారు తమ గురువుగారు తిరిగి పాఠశాలకు రావాలని, ఆయన దగ్గరే చదువుకోవాలని చిన్నారులు భావోద్వేగంగా కోరుతున్నారు గురువు పట్ల చిన్నారులు చూపిస్తున్న ఈ ప్రేమాభిమానాలు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి. ఆయన అందించిన ఉత్తమ విద్యాబోధన, సంస్కారానికి ఇది నిదర్శనమని స్థానికులు ప్రశంసిస్తున్నారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధికారులు స్పందించి, యాదయ్య ఉపాధ్యాయుడిని తిరిగి దాచారం పాఠశాలలోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ వినతి పత్రం ఇవ్వడానికి వచ్చిన పిల్లలను చూసి స్థానికంగా ఉన్న అధికారులు ఎంపీడీవో వంశీధర్, తాసిల్దార్ సరోజ పావని చలించి పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్ తెప్పించి తినిపించి మీ సమస్య పరిష్కారం అయ్యేలా చేస్తామని హామీ ఇచ్చారు.



ధ్వజస్తంభ పునర్ ప్రతిష్టాపనకు అంకురార్పణ

సూర్యాపేట(జనంసాక్షి):
సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని చారిత్రాత్మక పిల్లలమర్రి త్రికూటాలయ ఆవరణలో ధ్వజస్తంభ పున ర్ ప్రతిష్టాపన మహోత్సవానికి ఆదివారం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాత ధ్వజస్తంభానికి ఉద్వాసన పూజలు, నూతన ధ్వజస్తంభ పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు, మాజీ శివాలయ కమిటీ చైర్మన్ రాపర్తి సైదులు గౌడ్ పద్మ దంపతులు మాట్లాడుతూ ఈ నెల 27న శుక్రవారం ఉదయ ధ్వజస్తంభ పునర్ ప్రతిష్టాపన మహోత్సవం జరగనుందన్నారు.ఈ నెల 25 బుధవారం సాయంత్రం నూతన ధ్వజస్తంభం ఊరేగింపు ఉంటుందన్నారు. వంశపారంపర్య గ్రామ పురోహితులు పులి హరిప్రసాద శర్మ ప్రతిష్ట మహోత్సవం జరగనుందని పేర్కొన్నారు. పిల్లలమర్రి గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంత శివభక్తులందరూ ఈ మహోత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని ఆ పరమశివుని కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి నాగరాజు, శివాలయాల కమిటీ చైర్మన్ కొండ వెంకన్న, మాజీ సర్పంచ్ సోమగాని లింగస్వామి, మాజీ ఎంపీటీసీ రాపర్తి శ్రీనివాస్, మాజీ శివాలయ కమిటీ చైర్మన్లు వల్లాల సైదులు, గడ్డం వెంకటేశ్వర్లు, తూటిపల్లి సత్తయ్య, గవ్వ కేశవరెడ్డి, సత్తిరెడ్డి , చెరుకుపల్లి వెంకటలాల్, బంగారి శ్రీను, సందా సైదులు, మాదగోని నాగయ్య, లచ్చయ్య, సత్తయ్య, ఆనంద్, శ్రీనివాస్ నాగరాజు, శివాలయాల వంశపారంపర్య అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ, ఆలయ అర్చకులు పత్రి హర్షవర్ధన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కళాశాల హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి

○పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

○సత్యాగ్రహ దీక్షలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



దేవరకొండ, నవంబర్ 23 (జనంసాక్షి):
బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, బీసీ కళాశాల హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం దేవరకొండ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పలు డిమాండ్ల సాధన కోసం సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ దీక్షను ముఖ్య అతిథిగా హాజరైన టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిలే నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు. లేనిపక్షంలో విద్యార్థుల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు.కొండమల్లేపల్లి, దేవరకొండ నియోజకవర్గ పరిధిలో బాలికల కోసం ప్రీమెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం కొనసాగుతున్న కళాశాల హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలో ఉన్న బీసీ జనాభాను దృష్టిలో పెట్టుకొని బీసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా బీసీ భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు.బీసీలకు సంబంధించిన అన్ని సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, హాస్టళ్ల నిర్మాణం, బీసీ భవన నిర్మాణానికి వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. తమ డిమాండ్లను పట్టించుకోకపోతే బీసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సత్యాగ్రహ దీక్షలో డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, అబ్దుల్ కలాం, ఏనుగుల వెంకటేష్, చిట్టిమల్ల సురేష్, దండేకార్ పెంటోజి, దుడ్డు దశరథ, వెంకులు, తూటుపల్లి శీను, బొమ్ము శ్రీనివాస్, అప్పం వీరయ్య, మునగాల గణేష్ తదితరులు దీక్షలో కూర్చున్నారు.విద్యార్థుల తరపున గుండెబోయిన అంజలి యాదవ్, బట్టు అశ్విని, నల్లగాసు నందిని యాదవ్, బచ్చనబోయిన పూజ, గుండెబోయిన దివ్య తదితరులు పాల్గొన్నారు.



నషా ముక్తి భారత్ పరివర్తనపై అవగాహన సదస్సు

మాడుగులపల్లి, నవంబర్ 23(జనంసాక్షి):
దామరచర్ల శిశు అభివృద్ధి పథకం పరిధిలోని మాడుగులపల్లి మండల మహిళా సమాఖ్య భవనంలో సోమవారం సంగం అధ్యక్షురాళ్ల సమావేశం జరిగింది శిశు అభివృద్ధి పథక అధికారిణి శాంతి ఆదేశాల మేరకు నషా ముక్తి భారత్ పరివర్తన పై అవగాహన కల్పించారు సహాయ పథక నిర్వాహకులు మధు సూదన్ మాట్లాడుతూ ప్రతి బిడ్డకు తల్లి మొదటి రక్షకురాలని, పిల్లలు మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా తల్లులు రోజూ కనీసం 20 నిమిషాలు ప్రేమపూర్వకంగా వారితో గడపాలని సూచించారు శిశు అభివృద్ధి పథక పర్యవేక్షకురాలు లక్ష్మి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల విషయంలో 20 నిమిషాల సమయం కేటాయించడం, ఇతరులతో పోల్చక పోవడం, ఖర్చు డబ్బుల నిఘా, స్నేహితుల పరిచయాల పరిశీలన, ఇంట్లో ఆరోగ్యకర వాతావరణం, చరవాణి వినియోగంపై పర్యవేక్షణ అనే ఆరు సూత్రాలను ప్రేమపూర్వకంగా పాటించాలన్నారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ జీవిత బీమాను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి

రామన్నపేట, నవంబర్ 23 (జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని సిరిపురం గ్రామం పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కేంద్రంలో సర్పంచ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె గ్రామ ప్రజలతో మాట్లాడుతూ 18 నుంచి 59 ఏళ్లలోపు ఉన్న కుటుంబ పెద్దలు ఈ జీవిత బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని, ఈ పథకం ద్వారా కుటుంబానికి ఆర్థిక భద్రత లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం. జ్యోతి, ఉప సర్పంచ్ మూడుదుడ్ల అనూష రమేష్, వార్డు సభ్యులు పున్న వెంకటేశం, గాదె యాదగిరి, సంగిశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్లు లేని 15 ద్విచక్ర వాహనాలు సీజ్

హాలియా ఎస్ ఐ సాయి ప్రశాంత్

హాలియా జనం సాక్షి నవంబర్ 23
హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలో నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకుని చాలానలు విధించినట్టు హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ తెలిపారు ఎస్సై . తెలిపిన వివరాల ప్రకారం సోమవారం తనిఖీలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 15 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి, సంబంధిత వాహనదారులపై చలానాలు విధించారు. వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు సరైన రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని . హెల్మెట్ ధరించాలని నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు





డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా

600 మంది విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూత అందించడమే లక్ష్యం : ఆర్ఎస్పీ స్పెషల్ టీం సూర్యాపేట జిల్లా

నడిగూడెం (జనంసాక్షి) :
విద్యారంగంలో తనదైన ముద్ర వేసి, ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిన డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ (ఎఖూ, ంఅఉఖ, ఎఖీూ) గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్ఎస్పీ స్పెషల్ టీం సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 600 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, జామెట్రీ బాక్సులను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో భాగంగా నడిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన పరీక్షా సామగ్రిని అందజేశారు. విద్యార్థులు చదువులో మరింత రాణించేందుకు, పరీక్షలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనేందుకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ఎంతో ఉపయోగకరమని, చిన్న సహాయం కూడా విద్యార్థుల చదువుకు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. విద్య ప్రతి ఒక్కరికీ అందాల్సిన హక్కు అని, ఆర్థిక పరిస్థితులు విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డంకిగా మారకూడదనే ఆలోచనతో ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ గారి జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా, విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే సేవా కార్యక్రమంగా జరుపుకోవడం సంతోషకరమని,ఆయన విద్యారంగంలో చేసిన కృషి, సామాజిక సేవా దృక్పథం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది పాల్గొని విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమానికి సహకరించారు,విద్యార్థులు ఎగ్జామ్ ప్యాడ్స్,జామెట్రీ బాక్సులు అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు.
ఈ సేవా కార్యక్రమాన్ని ఆర్ఎస్పీ స్పెషల్ టీం సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించగా, కార్యక్రమంలో కలకోవ గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి,ఇరుగు నవీన్, మాతంగి యేసుబాబు, ఇరుగు కళ్యాణి,శ్రావణపల్లి లలిత,ఇరుగు నికిల్, సోమగాని కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.
విద్యార్థులలో విద్యా ప్రేరణను పెంపొందిస్తూ,



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తూ, సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పలువురి ప్రశంసలు అందుకుంది.

వరి సాగు తగ్గించి తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలి

ద్వారా నీటి వనరులను పొదుపు చేసుకోవడంతో పాటు వ్యవసాయాన్ని స్థిరంగా కొనసాగించవచ్చన్నారు.

అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు..

ప్రత్యేక ప్రచారంలో భాగంగా మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవన అధికారులు, ఉద్యానవన విస్తరణ అధికారులు, ఇతర అనుబంధ శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.అన్ని గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి ప్రత్యామ్నాయ పంటల సాగు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు.నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి నాగయ్య, డీఎస్ఓ మోహన్ బాబు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ విశాల్, అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఆన్‌లైన్

నమోదు కార్యక్రమం ప్రారంభం

చిట్యాల సునీత



మాడుగులపల్లి, నవంబర్ 23 (జనం సాక్షి):
ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడమే లక్ష్యంగా కల్వలపాలెం గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను గ్రామ సర్పంచ్ చిట్యాల సునిత దానియేలు ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు గ్రామంలోని అర్హులైన వారందరూ అవసరమైన ధృవపత్రాలతో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించి, ఆన్‌లైన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేసని ప్రభాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకాయల సతీష్, జీపీఓ ప్రశాంత్, గ్రామస్తులు తిరుగుడు సోమయ్య, బీసం మల్లికార్జున్, చింతకాయల సోమయ్య, కేసని జనార్దన్ రావు, చిట్యాల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

24 మంది లబ్ధిదారులకు రూ.7.44 లక్షల సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండ : కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

నడిగూడెం (జనంసాక్షి):
నడిగూడెం మండలానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.7,44,500 విలువైన చెక్కులను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్సకు దూరం కాకుండా ప్రభుత్వం ఈ పథకం ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తోందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సంఘ భవనం ప్రారంభం

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

నడిగూడెం (జనంసాక్షి):
నడిగూడెం మండలం సిరిపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన మహిళా సంఘ భవనాన్ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు.మహిళా సంఘాల సమావేశాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు నూతన భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్,

రూ.82.36 లక్షల చెక్కుల మంజూరు..



కోదాడ,(జనం సాక్షి); సోమవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోదాడ, చిలుకూరు, అనంతగిరి మండలాల నుండి పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య చికిత్సల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ26వ విడతలో క నియోజకవర్గానికి మొత్తం 227 మంది లబ్ధిదారులకు 82 లక్షల 36 వేల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసినట్లుఅనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ప్రజల ఆరోగ్య అవసరాలకు, ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు సీఎంఆర్ఎఫ్ నిధులు ఎంతగానో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు.కష్టకాలంలో పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.